

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499


GST No.37ACDFM5465G1Z1

పాండ్యా, అభిషేక్ మెరుపులు.. సెమీస్ రేసులో టీమిండియా..!



సంపుటి : 14 సంచిక : 59 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 27-02-2026 పేజీలు :12 వెల :03/-


## సాగునీటి ప్రాజెక్టులపై బ్లూ ప్రింట్



మే 15కే నారుమళ్లకు నీరిచ్చేలా ప్రణాళిక. నీటి భద్రతపై కూటమిది దీర్ఘకాలిక విజన్. సాగునీటి రంగంపై చర్చలో చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టుల పూర్తికి సంబంధించి త్వరలోనే బ్లూప్రింట్ తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులపై శాసనసభలో గురువారం జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరాకూ నీరందించి తెలుగుతల్లికి జలహారతి ఇవ్వడమే తమ లక్ష్యమని అన్నారు. నీటిభద్రత అత్యంత కీలకమని తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి, మరుసటి ఏడాదిలో కృష్ణ పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.

## ఈడి విచారణకు హాజరైన అనిల్ అంబానీ



న్యూఢిల్లీ : రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) విచారణకు హాజరయ్యారు. రూ.40 వేల కోట్ల బ్యాంకింగ్, కార్పొరేట్ మోసం కేసులో ఈడి విచారణ చేపడుతోంది. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఫిబ్రవరి 26న హాజరుకావాలని ఇటీవల ఈడీ ఆయనకు సమన్లు జారీ చేసింది. దీంతో ఉదయం 10:30 గంటలకు ఆయన సెంట్రల్ ఢిల్లీలోని ఫెడరల్ దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బుధవారం అనిల్‌కు చెందిన ముంబయి నివాసం 'అబోడ్'ను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకుంది. ఈ నివాసం విలువ సుమారు రూ.3,716 కోట్లు ఉంటుందని అంచనా. తాజా వాటితో కలిపి ఈ కేసులో మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ రూ.15,700 కోట్లకు చేరింది. అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు రూ.వేల కోట్ల విలువైన బ్యాంకు రుణాలను తీసుకుని, మోసానికి పాల్పడ్డారని ఈడి కేసు నమోదు చేసింది. గతేడాది ఆగస్టులో అనిల్ అంబానీ ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.

## ఇకపై ఇజ్రాయెల్‌లోనూ యూపీఐ సేవలు –ప్రధాని మోదీ



భారత్ ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు ప్రతి సవాల్‌ను తట్టుకుని కాలపరీక్షకు నిలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఈ బంధం ఎంతో బలమైనదని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని 'శాంతి, ఆవిష్కరణ, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జెరూసలేంలో గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. అంతకుముందు ఇరుదేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) జరిగాయి. కృత్రిమ మేథ, క్వాంటం, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో సహకారాన్ని వేగవంతం చేసేందుకు 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌షిప్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## తప్పు చేశా.. క్షమించండి –ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్



ఎప్‌స్టీన్ ఫైళ్ల కేసులో ఇరుక్కున్న మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ క్షమాపణ చెప్పారు. తనకు ఇద్దరు రష్యా మహిళలతో సంబంధం ఉన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. అయితే జెఫ్రీ ఎప్‌స్టీన్ బాధితులతో తనకెలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎప్‌స్టీన్‌తో తనకు ఉన్న సంబంధాల కారణంగా జరిగిన పరువు నష్టానికి ఆయన గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. అక్రమంచేయలేదు.

## వైభవంగా శతాబ్ది ఉత్సవాలు -ఎయు విసి



27 నుండి జాతీయ సైన్స్ సింపోజియం. 2 నుండి అంతర్ విశ్వవిద్యాలయ బాడీ బిల్డింగ్ పోటీలు. ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాలు, జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వర్సిటీలో వరుస కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య జిపి.రాజశేఖర్ ప్రకటించారు. ఎయు అకడమిక్ సెనేట్ మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఇతర అధికారులతో కలిసి వివరాలను వెల్లడించారు. శాస్త్రీయ పరిశోధనల్లో పురోగతిపై ఈ నెల 27, 28 తేదీల్లో బీచ్ రోడ్డులోని ఎయు కన్వెన్షన్ కేంద్రంలో జాతీయ సింపోజియం ప్రారంభమవుతుందని తెలిపారు.

## 16 మంది అదనపు, డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

ఉత్తర్వులు విడుదల. రాష్ట్రంలో 16 మంది అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి డిఎస్ లోకేశ్‌కుమార్ బుధవారం (జీవో నెంబర్ 105) ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కలెక్టర్ జి పద్మజా రాణిని జోగులాంబ గద్వాల జిల్లా డీఆర్‌వోగా, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు జేఎల్‌బీ హరిప్రియను మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్‌గా, కె వెంకటరెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా, డి భుజంగరావును ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా, వి లచ్చిరెడ్డిని సికింద్రాబాద్ స్పెషల్ గ్రేడ్ డిపూటీ కలెక్టర్ ఎస్టేట్ అధికారిగా, టి శ్రీనివాసరావును గద్వాల ఆర్డీవోగా, ఎల్ అలివేలును గద్వాల హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా బదిలీ చేశారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్ చెల్లదు



హైకోర్టులో కేసీఆర్, హరీశ్ లాయర్ల వాదనలు. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు పొడగింపు. కాళేశ్వరం ప్రాజెక్టులోని పిల్లర్ నెంబర్ 20 బీటలు వారడంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కొట్టేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు వేర్వేరుగా వేసిన పిటిషన్లపై బుధవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. వారితోపాటు ఐఏఎస్ స్మితా సభర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్.కె.జోషి వేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ విచారించింది. కేసీఆర్ తరఫు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు వాదిస్తూడ కమిషన్ ప్రక్రియ చట్టబద్ధంగా లేదన్నారు. కేసీఆర్ కీర్తిప్రతిష్టలను దెబ్బతీసేలా కుట్ర జరిగిందన్నారు.

## గతం కంటే ఎక్కువ అక్రిడిటేషన్లు



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పిన ప్రకారం డెస్క్ జర్నలిస్టులకు గతంలో కంటే ఎక్కువగానే అక్రిడిటేషన్ కార్డులు వస్తాయని సీఎం సీపీఆర్వో మల్సూర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం సీపీఆర్వోను డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) రాష్ట్ర నాయకులు కలిసి డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్లలో నెలకొన్న గందరగోళంపై వినతిపత్రం అందజేశారు. ప్రతి జిల్లాకు ఎంతమంది సబ్ ఎడిటర్లు పని చేస్తున్నారు, వారికి గతంలో ఎన్ని కార్డులు ఇచ్చారు, ఇప్పుడు ఎన్ని ఇస్తున్నారు, జిల్లా డెస్కులు, ఎడిషన్ సెంటర్ల వివరాలు అన్నీ ఈ సందర్భంగా సీఎం సీపీఆర్వో మల్సూర్‌కు వివరించారు. అన్ని విషయాలు ఓపికగా విన్న ఆయన డెస్క్ జర్నలిస్టుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. కార్డులు తగ్గించొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంగా అధికారులకు చెప్పారని అన్నారు. అక్రెడిటేషన్లు ఇచ్చారనేది వివరాలు తెప్పించి చూస్తాననీ, ఆ మేరకు కార్డులు వచ్చేలా సమాచార శాఖ మంత్రి, కమిషనర్‌తో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ల విషయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందొద్దని సీఎం సీపీఆర్వో సూచించారు.సీపీఆర్వోను కలిసిన వారిలో డీజేఎఫ్‌టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్, రాష్ట్ర నాయకులు దొడ్డి శేఖర్, ఓగోటి కిరణ్ కుమార్, వినోద్ రావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ కుమ్మెర ఘటనపై స్పందించండి



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో కుల వివక్ష కారణంగా మృతి చెందిన పసికందు ఘటనపై స్పందించాలని బీసీ రాజ్యాధికార సమితీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం లేఖ రాశారు. కుమ్మెర గ్రామంలో జరుగుతున్న జాతరలో ధోబి కులానికి చెందిన రెండు నెలల పసిపాపను రెడ్డి సామాజిక వర్గాల దాడిలో ప్రాణాలు కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం చర్ల గుడిపాడు గ్రామంలో ఫిబ్రవరి 9న ఒకే కుటుంబానికి చెందిన భువనగిరి శ్రీనివాస్‌రావు, కాకుమాను భావనారుషి అనే చేనేత వర్గపు సోదరులను సైతం అధికారంలో ఉన్న అగ్రకులం వారు హతమార్చి నాగార్జున సాగర్ కుడి కాలువలో పడేయడం జరిగిందన్నారు.

## మొదటి రోజు 96.90శాతం మంది హాజరు

### ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు



రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సెకెండ్ లాంగ్వేజ్ పేపర్ 1 పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్ష రాసేందుకు 5,14,598 మంది అర్హులుకా గా, 4,98,695 (96.90 శాతం) మంది హాజరయ్యారు. 15,903 మంది గైర్హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. ఈ పరీక్షా సమయం ప్రారంభమయ్యాక 5 నిమిషాలు ఆలస్యం గా వచ్చిన వారిని లోపలికి అనుమతించారు. పరీక్ష ప్రారంభానికి ముందు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి కృష్ణ ఆదిత్య సికింద్రాబాద్, మారెడ్‌పల్లి ప్రాంతాల్లో పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై సిబ్బందితో మాట్లాడారు.

## స్విగ్గీ ప్రచారకర్తగా భువన్ బామ్



గ్రేట్ ఇండియన్ రెస్టారెంట్ ఫెస్టివల్ (జిఐఆర్‌ఎఫ్) 2026ను ప్రారంభించినట్లు స్విగ్గీ తెలిపింది. ఈ మెగా ఉత్సవానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ కంటెంట్ క్రియేటర్ భువన్ బామ్ వ్యవహరిస్తారని స్విగ్గీ ప్రతినిధి ధ్రువిష్ ఠక్కర్ తెలిపారు. ఫిబ్రవరి 15 నుండి రెండు నెలల పాటు జరిగే ఈ ఫెస్టివల్‌లో దేశవ్యాప్తంగా 60 నగరాల్లోని 40,000 పైగా రెస్టారెంట్లలో 50 శాతం వరకు తగ్గింపు లభించనుందన్నారు.

## ఉదయం లాభాలు.. మధ్యాహ్నం నష్టాలు





ఉదయం లాభాల్లో కదలాడిన దేశీయ సూచీలు మధ్యాహ్నం నష్టాల్లోకి ప్రవేశించాయి. క్రూడాయిల్ ధరలు ఏడు నెలల గరిష్ఠానికి చేరడం, ఎఫ్‌ఎమ్‌సీజీ, మెటల్, రియాల్టీ రంగాల్లో గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాల వల్ల సూచీలు కిందకు దిగి వచ్చాయి. అమెరికా–ఇరాన్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతలు కూడా మదుపర్లలో ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో సెనెక్స్, నిఫ్టీ ఫ్లాట్‌గా రోజును ముగించాయి.గత సెషన్ ముగింపు (82,276)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 220 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగిసింది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలు కావడంతో కిందకు దిగి వచ్చింది. ఇంట్రాడే గరిష్ఠంతో పోల్చుకుంటే మధ్యాహ్నం తర్వాత 500 పాయింట్లు పడిపోయింది.

## తెలుగు గంగ ప్రధాన కాలువకు గండి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 26:**

వెలుగోడు తెలుగు గంగ రిజర్వాయర్ కు సంబంధించిన ప్రధాన కాలువకు గండి పడింది. గురువారం తెల్లవారుజామున నాల్గవ బ్లాకు సమీపంలో 8.5 కిలోమీటర్ల వద్ద గాలి చెన్నయ్యపాలెం పోత చెరువుకు సంబంధించి వెళ్లే డిస్ట్రిబ్యూటరీ వద్ద తెలుగు గంగ కుడి కాలువకు గండి ఏర్పడింది. ఈ సమయంలో కాలువలో 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు ప్రవహిస్తూ ఉంది కాలువకు గండి ఏర్పడం వల్ల 15 అడుగులకు పైగా కుడి కాలువ కోతకు గురి అయింది. తెలుగు గంగ కాలవలోని నీరంతా పూత చెరువు లింగాపురం చెరువుల ద్వారా మద్దిలేరు వాగులోకి ప్రవహిస్తూ ఉంది. ఈ కారణంగా అలుగుల ద్వారా నీటి ప్రవాహం అధికం కావడంతో అన్నదాతలు ఎక్కడ తమ పంటలు నీటి మునగకు గురి అవుతాయని ఆందోళన చెందుతూ ఉన్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే తెలుగు గంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్ రెడ్డి డిప్యూటీ ఇంజనీర్ నవజీవన్ రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్లు రమేష్ నాయక్ నాగేంద్ర తదితరులు వెంటనే అప్రమత్తమయ్యారు తెలుగు గంగ కాల్వ వద్ద గేట్లను మూసి వేయించారు. కాల్వ వెంట ప్రయాణించి డిస్ట్రిబ్యూటర్లను ఎత్తి వేయించి కాలువలో నీటి సామర్థ్యం తగ్గేలా చర్యలు తీసుకున్నారు. గండి పడిన చోట యుద్ధప్రాతిక పదిన గంగా అధికారులు చర్యలు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# కాపర్ వైరు, ఆయిలు ఎత్తుకెళ్లిన దుండగులు

**ఎత్తిపోతల పథకం వద్ద చోరీ**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 26:**

బండి ఆత్మకూరు ఎత్తిపోతల నీటి పథకానికి సంబంధించి న ట్రాన్స్ఫార్మర్ వద్ద బుధవారం రాత్రి చోరీ జరిగింది. ఆదర్శ పాఠశాలకు సమీపంలో ఉన్న ఎత్తిపోతల నీటి పథకానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ ను ఆయిల్ ను తస్కరించుకొని వెళ్లారు. ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న ఫీజులను పెరికివేసి గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ఫర్ పైకి ఎక్కి ఉంటారని విద్యుత్ ట్రాన్స్కో అధికారులు భావిస్తున్నారు. 125 కెపాసిటీ గల ఈ ట్రాన్స్ఫారంలోని ఆయిల్ ను ముందుగా తొలగించారు. బ్యాటరీ మిషన్ల ద్వారా లోపల బోల్టాలను కోసివేసి కాపరు వైరుని కూడా దొంగిలించారు. ట్రాన్స్ఫారంలో 60 కేజీల కాపరు ఉంటుందని ఇది కేజీ 1500 నుండి 2000 రూపాయల దాకా ఉంటుందని తెలుస్తోంది. ఆయిల్ కూడా 235 లీటర్ల దాకా ఉంటుందని, ట్రాన్స్ఫారం వద్ద కొంత కింద పడవేసి మిగతా ఆయన్ని కూడా ఎత్తుకెళ్లారు. లీటర్ ఆయిల్ ధర 100 రూపాయలు దాకా ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గురువారం ఉదయం ఎత్తిపోతల నీటి పథకాన్ని ప్రారంభించేందుకు వర్కర్ అక్కడికి వెళ్ళగా విద్యుత్ సరఫరా జరగలేదు. దీంతో సంబంధికులకు వర్కర్ సమాచారం అందివ్వడంతో ట్రాన్స్కో అధికారులు ఇక్కడికి వచ్చి పరిశీలించిన



మేరకు ట్రాన్స్ఫార్మర్ ఖాళీగా ఉండటంతో చోరీకి గురైందని గుర్తించారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే ఎస్సై జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో ఇక్కడికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎత్తిపోతల నీటి పథకాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆ శాఖ కార్య నిర్వాహక ఇంజనీరు రామకృష్ణ గత వారం రోజుల క్రితమే నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో పర మటూరు ఎత్తిపోతల పథకానికి బుధవారం సాయంత్రం టెక్నికల్ అసిస్టెంట్ సాంబశివుడు నోటీసు ఇచ్చి వెళ్లారు. మిగతా ప్రాంతాలలో కూడా ఎత్తిపోతలకు సంబంధించి నోటిసులు జారీ చేస్తూ ఉన్నారు. ఎత్తిపోతల నీటి పథకాల వద్ద చోరీలు జరుగుతూ ఉండటంతో ఆ శాఖకు చెందిన అధికారులు ముందుగానే మేల్కొని నోటీసులు జారీ చేస్తూ ఉండటం గమనార్హం. ఫిబ్రవరి నెల మొదటి వారంలో నంద్యాల మండలం పులిమద్ది వద్ద ఇదే తరహాలో చోరీ జరిగింది. రెండు



రోజుల క్రితం కోవెలకుంట్ల మండలం, కలుగొట్ల గ్రామం వద్ద ఉన్న ఎత్తిపోతల పథకం వద్ద కూడా ఇదే మాదిరిలో చోరీ జరిగిందని ఆ శాఖ అధికారులు పేర్కొంటూ ఉన్నారు. అయితే జరిగిన సంఘటనలను పరిశీలిస్తే, ట్రాన్స్ఫార్మర్ల వద్ద కాపర్ వైర్లను ఎత్తుకెళ్ళడం ఒక వ్యక్తితో సాధ్యమయ్యే పని కాదని, బహుశా నలుగురు వ్యక్తులు కలిసి ఈ చోరీలకు పాల్పడుతూ ఉంటారని విద్యుత్ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చోరీ జరుగుతున్న సంఘటన గుర్తించి, ఇవి తమ మీదకు రాకుండా ఉండేందుకు ఎత్తిపోతల శాఖకు చెందిన అధికారులు నోటీసులు ఇచ్చి తెలివిగా తప్పుకుంటున్నారు. ఎలాంటి చోరీలు జరిగిన తమకు సంబంధం లేదంటూనే భవిష్యత్తులో తాము తీసుకునే నిర్ణయాలకు ఎత్తిపోతల నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులలో పేర్కొనడం కొసమెరుపు.

## కామ్రేడ్ నల్లకన్ను మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

దేశంలోనే అత్యంత సీనియర్ కమ్యూనిస్ట్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త కామ్రేడ్ ఆర్.నల్లకన్ను మృతి పట్ల సీపీఐ నాయకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచారు. గురువారం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్‌లో ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయంలో నల్లకన్ను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జి. నాగరాముడు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. మురళీధర్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. రియాజ్ మాట్లాడుతూ.. ఆర్. నల్లకన్ను జీవితం నైతిక రాజకీయాలకు, నిస్వార్థ సేవకు ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అని కొనియాడారు. 1925 డిసెంబర్ 26న జన్మించిన ఆయన, భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడే జన్మించి, తన జీవితాంతం పార్టీ ఆదర్శాలకే అంకితమయ్యారని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగించిన పోరాటాల్లో ఆయన సుమారు 14 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించినా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏనాడూ వెనకడుగు వేయలేదని నేతలు పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సీపీఐ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, కేంద్ర నియంత్రణ కమిషన్ ఛైర్మన్‌గా ఆయన విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ఆయన వారసత్వం లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్ట్ భారతదేశం కోసం జరిగే పోరాటాలకు దిక్సూచి వంటిదని, నేటి తరం నాయకులు, యువత ఆయన ఆశయాల బాటలో నడవడమే నల్లకన్ను గారికి ఇచ్చే నిజమైన నివాళి అని వారు స్పష్టం చేశారు.

ఈ నివాళులర్పించిన వారిలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, సీపీఐ నాయకులు ధనుంజయ, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, మహిళా సమాఖ్య నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకటించని అత్యవసర పరిస్థితిలో భారతదేశం

**-దేశ ప్రజలారా మేల్కొనండి! మన ప్రజాస్వామ్యాన్ని మన నుండి లాగేసుకొంటున్నారు.**

**-వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్.**


**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని స్థానిక ఆత్మకూర్ బస్టాండ్ సమీపంలో ఉన్న గోల్డెన్ బేకరీ లో, వెల్ఫేర్ పార్ట్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సి. అన్సర్బాషా అధ్యక్షతన నిర్వహించిన “ఎస్ ఐ ఆర్“ అవగాహన పుస్తక ఆవిష్కరణ లో జమాతే ఇస్లామ్ అధ్యక్షులు అబ్దుల్ సమద్, నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవ అధ్యక్షులు ఎస్ఎండి అబులైస్, సిపిఐ బాబా ఫక్రుద్దీన్, రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక ఆకుమల్ల రహీం, ఆర్ పీ ఎస్ శ్రీనివాసులు, కాంగ్రెస్ మస్తాన్, జకారియా, జకిఉల్లా, అల్లబక్ష్,అంబేద్కర్ యూత్ పెద్ద మున్నా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్“ ( ఎస్ ఐ ఆర్) ప్రజాస్వామ్యాన్ని అంతం చేసే ఒక ఆయుధం అని, ప్రస్తుతం, దేశాన్ని కాపాడటానికి మార్గం తక్షణ ప్రజా సంప్రదింపులు అవసరం అని అభిప్రాయపడ్డారు. విద్యావంతులైన ఉన్నత వర్గాలు, ప్రభుత్వ ఉద్యోగులు, పాస్పోర్ట్ హోల్డర్లు, ఆస్తి యజమానులు ప్రమాదం నుండి మినహాయించబడవచ్చు కానీ గ్రామీణ జనాభా, నిరక్షరాస్యులైన పౌరులు, వలస కార్మికులు, దళితులు, ఆదివాసులు, మైనార్టీలు, వివాహం తర్వాత అడ్రస్ మారే మహిళలు, సంచార జాతుల ప్రజా సమూహాలు ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల రాజ్యాంగం వాళ్లకు కల్పించిన ఓటు హక్కును కోల్పోవడానికి ఎక్కువ అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ ఎస్ ఐ ఆర్ అన్నది పార్లమెంటు ఆమోదం లేకుండా కొత్త నిబంధనలతో కూడిన కొత్తగా సృష్టించిన ప్రక్రియ, సరిగ్గా ఇదే దీనిని ప్రమాదకరంగా మారుస్తుంది. ఆర్టికల్ 327 పార్లమెంటు ఉభయసభలకు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల జాబితాలు తయారీ వంటి అంశాలను కలుపుకొని చట్టాలు చేసే అధికారాన్ని పార్లమెంటుకు కల్పిస్తుందని అన్నారు. 1987 జూలై 1 నుండి 2004 డిసెంబర్ మధ్య జన్మించిన వారు సొంత నిరూపణ రుజువు పత్రం తో పాటు తల్లిదండ్రులలో ఎవరిదో ఒకరి నిరూపణ పత్రం జారీచేయాలని, 2004 డిసెంబర్ 3 తర్వాత




జన్మించిన వారందరూ సొంత నిరూపణ పత్రంతో పాటు తల్లి తండ్రి ఇద్దరి రుజువు నిరూపణ పత్రం జత చేయాలని అన్నారు. కొత్తగా ఓటర్లు గా నమోదు చేసుకునేవారు ఎస్ ఐ ఆర్ సూచించిన 11 పత్రాలలో చాలావరకు నిరక్షరాస్యుల దగ్గర ఆదివాసుల దగ్గర ఎస్సీ ఎస్టీ, మైనారిటీ ల దగ్గర ఉండకపోవచ్చు కాబట్టి చాలా మంది ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వారు దీన్ని సరళీకృతం చేసి ఒక్కరు కూడా ఓటుహక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ఎస్ఐఆర్ పుస్తకాన్ని సమావేశంలో ఆవిష్కరించారు.

## కష్టపడి చదివితేనే ఫలితాలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 26:**

చదువు విషయంలో కష్టపడి చదివితేనే మంచి ఫలితాలు సాధించవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బండి ఆత్మకూరులోని కస్తూరిబా పాఠశాలను డీఈఓ జనార్దన్ రెడ్డి అకస్మికంగా సందర్శించారు. విద్యార్థినిలు ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా పదవ తరగతి పరీక్షలు రాయాలని డీఈవో సూచించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి డీఈవో టిఫిన్ చేసి వెళ్లారు.

# నిర్లక్ష్యం వల్లే గంగ కాలువకు గండ్లు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 26:**

తెలుగు గంగ అధికారుల అలసత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగానే తెలుగు గంగ ప్రధాన కాలువలకు గండ్లు పడుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకే నెలలో రెండుసార్లు ప్రధాన కాలువలకు గండ్లు పడటానికి ఏ విధంగా చూడాలి అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఫిబ్రవరి నెల ఆరవ తేదీన నాలుగో బ్లాకు వద్ద ఎడమ పక్కన ఉన్న కాలువకు పెద్ద ఎత్తున గడ్డి పడింది. అయితే ఇక్కడ అటవీ ప్రాంతంలో నుండి మద్దిలేరు వాగు ద్వారా నీరు ఎక్కువగా ప్రవహించి అండర్ టన్నెల్ ద్వారా నీరు ఎక్కువగా రావడంతో కాలువ పెద్ద ఎత్తున కోతకు గురైంది. ఈ గండిని పూడ్చటానికి అధికారులకు నాలుగు రోజుల సమయం పట్టింది. తిరిగి గురువారం తెల్లవారుజామున గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నాలుగవ బ్లాకు వద్ద నున్న 8.5 కిలోమీటర్ల వద్ద పెద్ద గండి పడింది. కాలువలో 2000 క్యూసెక్కుల



ప్రవాహం ఉండటంతో కాలువ 20 అడుగులకు పైగా కోతకు గురైంది. గురువారం ఏర్పడిన గండి కూడా గతంలో పడిన గండికి సమీపంలోనే పడటం గమనార్హం. దీంతో తెలుగు గంగ శాఖకు చెందిన అధికారులు కాలువ గట్ల వెంట పరుగులు తీశారు. కాల్వ వెంట ఉన్న డిస్ట్రిబ్యూటర్లను తెరిపించి నీటిని కాలువలో తగ్గించే ప్రయత్నం చేశారు. కాల్వకు గండి పడేందుకు అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణమని రైతులు పేర్కొంటూ ఉన్నారు. కాలువలో నీరు ప్రవహించే సమయంలో అధికారులు ఏనాడు కూడా కాలువ గట్లను పరిశీలించిన పాపాన పోలేదని రైతులు పేర్కొంటున్నారు. అయితే గురువారం నాడు జరిగిన సంఘటనను కూడా మంతా తుఫానులో కలిపేందుకు అధికారులు ప్రయత్నాలు చేశారు. గత ఏడాది నవంబర్ నెలలో ఏర్పడిన మంతా తుఫాను కారణంగా కాలువ బలహీనమైపోయిందని గంగ అధికారి ఒకరు పేర్కొన్నారు. అదిగాక గండి పడిన ప్రాంతంలోఅండర్ టన్నెల్ ఉందని, దీనికి కాలువకు ఆనుకొని ఉన్న గోడ నీటిలో నానిపోయి గండి ఏర్పడేందుకు కారణమై ఉంటుందని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వాల తప్పిదాల కారణంగానే



తెలుగు గంగ ప్రధాన కాలువకు గండ్లు ఏర్పడుతున్నాయని గంగ ఛైర్మెన్ చెన్నా రెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి ఆరోపిస్తున్నారు. కాలువకు గండి పడిన ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో తెలుగు గంగ కాలువ పనులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను కేటాయించిందని, దీనికి లైనింగ్, అవుట్ లెట్ ఛానల్, అండర్ టన్నెల్ దగ్గర పనులు చేయించడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వహించాడని ఛైర్మన్ ఆరోపిస్తున్నారు. పనులు సక్రమంగా చేయకపోవడం వల్ల గండ్లు ఏర్పడుతున్నాయని, తమ అవినీతి పనులకు అడ్డు వస్తున్నారని నిజాయితీపరులైన అధికారులను గతంలో బదిలీ చేయించారని ఆరోపిస్తున్నారు. నాసిరకంగా పనులు చేయడం వల్లే కాలువ సామర్థ్యం సరిగా లేక గండ్లు పడుతున్నాయని, ప్రస్తుతం గండిపడిన చోట కాలువలో 2000 క్యూసెక్కుల నీరు ప్రవహించడం వల్ల రైతులకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదని, అదే కాలువలో 5 వేల క్యూసెక్కులకు మించి నీరు ఉండి ఉంటే రైతులు పెద్ద ఎత్తున ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులు నెలకొని ఉండేవని ఛైర్మన్ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

# బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

**అవసరమైన సౌకర్యాలను గుర్తించి సమగ్ర సహాయం అందించాలి.**

**వ్యవసాయ రంగ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో జిల్లా ముందంజలోకి తీసుకురావాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.




రాష్ట్రంలో పేదరిక నిర్మూలనను లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 (ప్రభుత్వప్రైవేటుప్రజల భాగస్వామ్యం) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం విజయవాడ నుండి స్వర్ణాంధ్ర, జీరో పావర్టీ పి4 ప్రోగ్రామ్, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కె పి ఎల్ ఎస్) తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక & ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, సీపీఓ ఓబులేసు, నోడల్ అధికారులు, నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు స్వర్ణాంధ్ర జీరో పావర్టీ పి4 కార్యక్రమంలో జిల్లాను ముందంజలో నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌పై ప్రతి నెలా సమీక్షలు నిర్వహిస్తూ లక్ష్యసాధనకు కట్టుబడి ఉన్నామని ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, జిల్లాలో ఇప్పటివరకు 44,079 బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. ఈ కుటుంబాలకు మార్గదర్శులను నియమించి, వారిని త్వరితగతిన మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. బంగారు కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని మార్గదర్శుల ద్వారా సమర్థవంతంగా అందించాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన మార్గదర్శుల వివరాలను మార్చి మొదటి వారంలోపు సమర్పించాలని నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బందిని ఆదేశించారు. బంగారు కుటుంబాలకు వైద్యసంబంధిత అత్యవసర అవసరాలుంటే, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ. 25 లక్షల వరకు, అలాగే ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యసదుపాయం లభిస్తుందని తెలిపారు. ఈ పథకాల గురించి అర్హులైన కుటుంబాలకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. చికిత్స కోసం ఆలస్యం కాకుండా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం, ఫోన్ ద్వారా నమోదు సౌకర్యం కూడా అందుబాటులో ఉన్నట్లు వారికి తెలియజేయాలన్నారు. ఈ ప్రక్రియలో నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ నోడల్ అధికారులు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. జిల్లాను వ్యవసాయ రంగంలోని కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో మరియు స్థూల దేశీయోత్పత్తి పెంపులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. జిల్లాలోని సుమారు 70 వేల ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకురావడంలో వ్యవసాయ శాఖ కీలక పాత్ర పోషించిందని అభినందించారు. మహానంది మండలంలో తలసరి ఆదాయం అధికంగా ఉన్నప్పటికీ, పగిడ్యాల, గోస్పాడు, నందికొట్కూరు మండలాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ మండలాల్లో ఆదాయం పెంపుదలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బందిని ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పురోగతి...ఈ మూడు అంశాలను సమన్వయంతో అమలు చేస్తూ జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# మే 3న నీట్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.




దేశవ్యాప్తంగా మే 3వ తేదీన నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ (నీట్‌యూజి) పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. అమరావతి నుంచి నీట్ యూజి పరీక్షల డైరెక్టర్ జనరల్ ప్రదీప్ సింగ్ కరోలా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డీఈఓ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలలో 1,320 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ హై స్కూల్, టెక్కే జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్‌లైన్ విధానంలో జరుగుతుందన్నారు. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లోకి ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు, ఆధార్/పాన్/ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్ వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు మరియు పోస్ట్‌కార్డ్ సైజు ఫోటో వెంట తెచ్చుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, తగిన వెలుతురు వంటి మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం ప్రతి కేంద్రంలో రెండు వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అభ్యర్థులు అధిక ఒత్తిడిలో పరీక్ష రాస్తుండటంతో ఇన్విజిలేటర్లు సహానుభూతితో, సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా నీట్ యూజి పరీక్షల డైరెక్టర్ జనరల్ ప్రదీప్ సింగ్ కరోలా మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పరీక్షా నిర్వహణలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, అవసరమైతే ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలను కూడా కేంద్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. కేటాయించిన సామర్థ్యానికి 10 శాతం అదనంగా సీట్లు ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పశువులకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి -ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్





రుద్రవరం. పల్లె వెలుగు :

నల్లమల అడవి ప్రాంతాలలో ఉన్న గ్రామాల ప్రజలు తమ పశువులకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ...అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ఆదేశాలతో చలమ రేంజ్ ఆఫీసర్ ఉదయ దీప్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద కంబలూరు, శ్రీరంగాపురం గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పి మనోరంజన్ ప్రతాప్ సిబ్బంది కలిసి గ్రామాలలో పశువైద్య పరీక్షలు నిర్వహించారు. పర్యావరణ సమతుల్యత సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అడవుల పెంపకం వల్ల మంచి ఆక్సిజన్ లభించి మానవ ఆయుర్దాయం పెరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఉన్న పశువులు మేతకై అటవీ ప్రాంతాలలో సంచరించి అక్కడ తిరగడం వల్ల వీటికి ఏదైనా జబ్బులు ఉంటే అడవి జంతువులకు కూడా సోకే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రైతులు తమకు సంబంధించిన పశువులన్నింటికీ తగు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ వైద్య శిబిరంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామారావు,సిబ్బంది పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాల లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

రుద్రవరం.పల్లె వెలుగు :



రుద్రవరం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం దివాకర్ , హబీబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో పంజాబీ భాష, తెలుగు భాషలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా విద్యార్థులకు వివరణ ఇచ్చారు. భాషల మధ్య ఉన్న సాంస్కృతిక, భాషా వైవిధ్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు, స్కూల్ చైర్మన్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ సమైక్యత భావనను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ, 7వ, 8వ, 9వ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ఆసక్తితో విని, ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, భాషా వైవిధ్యంపై అవగాహన మరింత పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# శ్రీ రవీంద్ర భారతి పాఠశాల వార్షిక తనిఖీ చేసిన మండలవిద్యాశాఖ అధికారి



పల్లెవెలుగు దినపత్రిక నంద్యాల జిలా గడివేముల మండలం



శ్రీరవీంద్ర భారతి పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ-1) శ్రీ సుబ్బారామిరెడ్డి తన ప్యానల్ ఉపాధ్యాయ బృందం శ్రీ రమణ రెడ్డి , శ్రీ రాంబాబు రెడ్డి , శ్రీ తిరుపతి , శ్రీ రాజేష్ యాదవ్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను, అసైన్‌మెంట్ బుక్స్, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, జీపీఎల్ఎస్ తథితరాలను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణకు పలు సూచనలు చేశారు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు విలువైన , సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ ఆఫీస్ సిబ్బంది హిదాయాతుల్లా, మల్లికార్జున పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర,సీతారామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగానికి కొత్తగా కోఆర్డినేటర్స్ నియామకం

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ మీడియా విభాగానికి కొత్తగా కోఆర్డినేటర్స్‌ను నియమించిన సందర్భంగా, నవ నియమిత కోఆర్డినేటర్‌గా నాగసారి సుంకన్న ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలా పేర్కొన్నారు: ఈ సందర్భము ఆయన మాట్లాడుతూ"నాపై పెట్టిన నమ్మకానికి ఎన్ టి ఎఫ్ జాతీయ అధ్యక్షులు కుంభ రవిబాబు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభ ఉదయ్ కుమార్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల రాముడు , రాయలసీమ ఇంచార్జ్ మోపిరి సూర్య కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను మరింత కష్టపడి, నిబద్ధతతో నిర్వర్తిస్తూ ఎన్ టి ఎఫ్ కు మంచి పేరు తీసుకురావడానికి పూర్తి శక్తితో పని చేస్తాను అన్నారు."సోషల్ మీడియా విభాగం ద్వారా గిరిజన సమాజ సమస్యలు, హక్కులు, అభివృద్ధి చర్యలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరేలా కృషి చేస్తామని నాగసారి సుంకన్న తెలిపారు. ఎన్ టి ఎఫ్ రాష్ట్ర కార్యాలయం తరఫున ఎన్నికైన అన్ని సోషల్ మీడియాలో కోఆర్డినేటర్స్‌కు అభినందనలు తెలియజేస్తూ,వారి సేవలు సంస్థ బలోపేతానికి ఉపయోగపడుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



పల్లె వెలుగు -డోన్

కర్నూలు నగరంలోని జి ఆర్ సి ఫంక్షన్ హాల్ గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ గౌడ్ కుమార్తె వివాహ మహోత్సవంనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు. కళ్యాణ మంటపానికి చేరుకున్న ఆయనకు రాజశేఖర్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మన్నె సుబ్బారెడ్డి నూతన వధూవరులను కలిసి, అక్షింతలు వేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి.

# పన్నులు ఆన్లైన్లోనే చెల్లించాలి డీడీఓ వెంకట్ శేషయ్య

**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 26 (పల్లె వెలుగు)**



ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన పన్నులను ఆన్లైన్ విధానంలోనే చెల్లించాలని బద్వేల్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ శేషయ్య సూచించారు. గురువారం మండలంలోని రంగసముద్రం, పోరుమామిళ్ల పంచాయతీల్లో నిర్వహించిన పన్ను వసూలు ప్రత్యేక డ్రైవ్ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజలతో మాట్లాడిన ఆయన, పన్నులు చెల్లించడం వల్ల పంచాయతీ అభివృద్ధికి ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే సెల్ఫోన్ ద్వారా ఆన్లైన్లో పన్నులు ఎలా చెల్లించాలో అవగాహన కల్పించి, పంచాయతీ ఖాతాలో జమ చేయించారు. ఆస్తి పన్నులతో పాటు నీటి కొళాయి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నులను కూడా అందరూ తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. పంచాయతీరాజ్ కమిషనర్ నూరు శాతం పన్ను వసూలు లక్ష్యంగా పెట్టుకున్నారని, దీనికోసం సిబ్బంది మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, ఎన్నికల్లో పోటీ చేయాలంటే పన్ను బకాయిలు లేకుండా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పన్ను బాధ్యతను గుర్తించి సకాలంలో చెల్లించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# న్యూక్లియర్ బాలుర వసతి గృహంలో "డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమం ఏర్పాటు




**రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అస్రార్ భాష**



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల టూ టౌన్ ఇన్స్పెక్టర్ అస్రార్ భాష నంద్యాల ఈగల్ టీంతో పాటు నంద్యాల పట్టణంలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల యొక్క బాయ్స్ హాస్టల్ నందు దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి కూడా డ్రగ్స్ ముట్టుకోరు అనే నినాదంతో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం వలన వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం జరిగింది. మాదకద్రవ్యాలు రవాణా చేసిన వినియోగించిన విక్రయించిన చట్ట ప్రకారం నేరంగా పరిగణించడం జరుగుతుంది. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మీ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు కానీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేసి తెలియజేయాలని, తెలియజేసిన వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేయడం జరిగింది.

# బిఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించిన జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

**ప్రజల పక్షాన నిలబడాలని పిలుపు.**



**కేసముద్రం, ఫిబ్రవరి 26**

ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి కౌన్సిలర్ లుగా గెలిపించారని, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం నుండి కొట్లాడి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా కృషి చేయాలని, నిరంతరం ప్రజాపక్షం వహించాలని బిఆర్ఎస్ కేసముద్రం మున్సిపాలిటీ కౌన్సిలర్లకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ కౌన్సిలర్లు జాటోత్ సుజాత హరీష్ నాయక్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షురాలిని గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. మహిళా కౌన్సిలర్లకు చీర, సారేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కేసముద్రం పురపీఠం దక్కలేదని అధైర్య పడవద్దని, ప్రజలంతా బిఆర్ఎస్ వెంటే ఉన్నారని తెలిపారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గద్దెదించడం ఖాయమని, మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, ప్రజల నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు.

# ఆరోగ్య సేవలపై ప్రజా అభిప్రాయం మెరుగుపడాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల.**






జిల్లాలో వైద్య శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై సానుకూల అభిప్రాయం పెరగాలంటే సేవల నాణ్యతను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మెడికల్ ఆఫీసర్లు, సీహెచ్సీ వైద్యులు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితరులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా పెద్దఎమ్మనూరు, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వైద్య సేవలపై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఉన్నట్లు గుర్తించినందున, అక్కడి వైద్యులు సేవా దృక్పథంతో వ్యవహరించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ఆళ్లగడ్డ సీహెచ్సీపై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, సేవల్లో లోపాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కూడా రోగులకు సకాలంలో చికిత్స, అవసరమైన సౌకర్యాలు అందేలా సూపరింటెండెంట్ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల ఖాళీ పోస్టులు లేకుండా వెంటనే భర్తీ ప్రక్రియను చేపట్టాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే హెచ్డిఎస్ నిధులను వినియోగించి శానిటేషన్ మెరుగుపరచాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచితంగా మందులు అందించడంతో పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, అదనపు డిఎంహెచ్ఓ డా. శారద, డిసిహెచ్ఎస్ డా. ఓ. లలిత తదితరులు పాల్గొన్నారు.

# పోలకల్ శ్రీ చెన్నసోమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

**సి.బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 25**





సి.బెళగల్ మండలపరిధిలోని పోలకల్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ చెన్న సోమేశ్వర స్వామి మహిమాన్వితుడిగా వెలుగొందుతున్నాడు. గ్రామంలో సతీ సమేతంగా కొలువైన పార్వతీ దేవి,గంగాదేవి, చాముండేశ్వరి దేవి, శ్రీ చెన్న సోమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 8 రోజులపాటు కన్నుల పండుగ నిర్వాహకులు నిర్వహిం చనున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 26,27 తేదీలలో గురు, శుక్రవారం లపుష్పరథ ఉత్సవములు కన్నుల పండుగల నిర్వహిస్తారు. 28 శనివారం, మార్చి 1వ తేదీ ఆదివారం,ప్రభోత్సవ వేడుక లు, తోలుబొమ్మలాటలు నిర్వహిస్తారు. 2వ తేదీన చలువ కాగులను యాదవుల ఊరేగింపుగా ఆలయానికి చేరుస్తారు. అలాగే రెండవ తేదీ రాత్రి రేలారే రేలా జానపద పాటలు నృత్య ప్రదర్శన, సినీ సంగీత విభావరి, మిమిక్రీ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈనెల 3వతేదీ తెల్లవారుజామున సంపూర్ణ మహరథోత్సవం నిర్వహిస్తారు. అదే రోజున ఫార్వేట, రాత్రి తోలుబొమ్మలాట కార్యక్రమాలు నిర్వహిస్తారు.మార్చి 4వ బుధవారం స్వామివారికివేదపండితులతో రుద్రాభిషేకం జరిగినతర్వాత తేరు రోజుయాదవులు చల్వకాగులలో తెచ్చిన మహా నైవేద్యాన్ని కంకలదారుడుసంతానంకాని వారికి ప్రసాదంగా అందజేస్తారు. శ్రీ చెన్న సోమేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 3 తేదీ మంగళవారం (పాలపండ్లసైజు) బండలాగుడుపోటీలు, ఈనెల4వ తేదీ బుధవారం కేటగిరి సైజుఎద్దుల బండలా గులు పోటీలు నిర్వహించబడునని ఆలయ ధర్మకర్త పద్మనాభరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పురహితులు తెలిపారుఉత్సవాలకు బందోబస్తుపటిష్టమైన ఏర్పాటు శ్రీ చెన్న సోమేశ్వర స్వామి పోలకల్ లోని శ్రీ చెన్న సోమేశ్వర స్వామివారి ఉత్సవాల ను తిలకించడానికి కర్నూల్ జిల్లాతో పాటుతో పాటు,తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు భారీ సంఖ్యలో వస్తుండడంతో, ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. స్వామి వారి దర్శనం, దుకాణాల ఏర్పాటు, ట్రాఫిక్ సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. ఉత్సవాలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సి.బెళగల్ ఎస్సై ఎస్ఐ వేణుగోపాల్ రాజు తెలిపారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి :-సీఐటీయూ






**అంగన్వాడీల సత్తా చూపించేందుకు మార్చి 2న చలో విజయవాడకు సిద్ధం కండి.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యల పైన స్పందించాలని పరిష్కారం చేయాలని పరిష్కారం చేసేంతవరకు పోరాటం ఆగదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఫిబ్రవరి 23, 24, 25 తేదీ లలో ప్రాజెక్టు ల లో నిరసనలు తెలియజేయడం జరిగిందని, నేడు 26, 27 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే దీక్ష చెయ్యడం జరుగుతుందని తెలిపారు. తర్వాత మార్చి 2న జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలంతా సిద్ధం కావాలని అదేవిధంగా రాబోయే కాలంలో కార్మికులందరికీ నష్టం కలిగించేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని వాటి ద్వారా కార్మికులకు కనీస వేతనాలు అందకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని, ఇప్పుడు ఇస్తున్న వేతనాలే అరకురగా ఇస్తుంటే బ్రతకలేక చావలేక కనీస వేతనాలు అమలు కోసం కార్మికులంగా పోరాటం చేస్తుంటే వాటికంటే తక్కువగా ఇచ్చేందుకు కేవలము రోజువారీగా 178 రూపాయలు ఇవ్వాలని , మాత్రమే లేబర్ కోడ్ లు ఉన్నాయని తెలిపారు . వీటి వలన పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు, పరిశ్రమల యాజమానులకు ఉపయోగపడుతున్నాయని,కార్మికుల జీవితాలతో చెలగాటమాడే దుర్మార్గమైనటు వంటి లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేయడం కోసం చావో రేవో తెల్చుకోవాల్సిన సమయం ముందుందని వాటికి సిద్ధం కావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు షేభారాణి అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు ప్రారంభం చేసి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్సెంటర్లుగా మార్చాలని,గ్రాట్యూటి అమలుకు గైడ్ లేన్స్ రూపొందించాలని అన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని,అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేదీ లేకుండా అందరికీ అమలు చేయాలని,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చెయ్యాలని,పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,మే నెల అంతా వేసవి సెలవుల జీఓ వెంటనే ఇవ్వాలని,లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్వాంటిటి పెంచాలని డిమాండ్ చేశారు. మెనూచార్జీలు పెంచాలని అన్నారు. ఉచితంగా గ్యాస్ సరఫరా చెయ్యాలని,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని కోరారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని,5 సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని, గత రెండు సంవత్సరాలుగా అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు తెలిపిన ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల స్పందించి పరిష్కారం చేయాలని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం సీనియర్ నాయకులు తోట మద్యలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం లతోపాటు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ జిల్లా నాయకురాలు డి నిర్మలమ్మ, సునీత, నాగరాణి, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి,మంజులమ్మ,హరితమ్మ, రోజా రమణి, రేణుకమ్మ, వీరితోపాటు జిల్లాలోని వెయ్యి మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కుటుంబ కలహాలతో కుందునదిలోకి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసిన మహిళను కాపాడిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా తమ సిబ్బందితో కలిసి నేటి మధ్యాహ్నం విధినిర్వహణ నిమిత్తం వైఎస్ఆర్ నగర్ వెళ్లే బ్రిడ్జిపై వెళ్తుండగా ఒక మహిళ బ్రిడ్జి పై నుండి కుందూ నదిలోకి దూకేందుకు ప్రయత్నిస్తుండగా అప్రమత్తమైన ఇన్స్పెక్టర్ తమ సిబ్బంది నాగాయ్య,ఆలాం, నాగ శేషు లు పోలీస్ వాహనం నుంచి త్వరగా దిగి ఆ మహిళను కాపాడడం జరిగింది. బ్రిడ్జి పైన నుంచి అటుగా వెళ్లుచున్న పెద్ద మనుష్యులను ఆపి సదరు మహిళను వారి సమక్షంలో విచారించగ సదరు మహిళ తన పేరు వివరాలు తెలియజేస్తూ ఉదయం నాతో నా భర్త మరియు నా అత్త గొడవపడి నన్ను





చాలా బాధ పెట్టినారని అందుకు నేను ఆత్మహత్య చేసుకునేందుకు కుందు నదిలోకి దునకుతుండగా మీరు వచ్చి పట్టుకున్నారు.నేను చచ్చిపోవాలని నిర్ణయించుకొని నాకు వున్నా ఒక కుమారుణ్ణి స్కూల్ వద్ద వదిలి వచ్చినాని ఏడుస్తూ చెప్పుచుండగా మేము మరియు పెద్ద మనుష్యుల సహకారం తో ఆమెను ఓదార్చి అక్కడి నుంచి పోలీస్ వాహనం నందు ఆమెను ఆమె యింటి వద్దకు తీసుకొని పోయి ఆమె యొక్క మామ, అక్క మరియు అన్నల సమక్షంలో అప్పగించడం జరిగింది.

# కొలిమిగుండ్లలో ఏఐటీయూసీ మండల మహాసభ ఘనంగా నిర్వహణ

**పల్లె వెలుగు న్యూస్:-**

కొలిమిగుండ్ల మండలంలో ఏఐటీయూసీ మండల మహాసభ ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. స్థానిక కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలు, నినాదాలతో కార్మికులు తమ ఐక్యతను ప్రదర్శించారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఏఐటీయూసీ యూనియన్‌ను ఆవిష్కరించి, అనంతరం సాయిబాబా గుడిలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సెక్రెటరీ సుంకయ్య గారు మాట్లాడుతూ, (ఏఐటీయూసీ) యొక్క ఆవశ్యకత, చరిత్ర, కార్మికుల కోసం చేసిన పోరాటాల గురించి సవివరంగా వివరించారు. ఏఐటీయూసీ ఎలా పుట్టింది? ఏఐటీయూసీ 1920 సంవత్సరంలో స్థాపించబడింది. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పడిన తొలి జాతీయ స్థాయి కార్మిక సంఘాలలో ఇది ఒకటి. అప్పటి నుండి దేశవ్యాప్తంగా కార్మిక వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ వస్తోంది. ఏఐటీయూసీ అవసరం ఏమిటి? సుంకయ్య గారు పేర్కొన్న ముఖ్యాంశాలు: కార్మికుల హక్కులను రక్షించేందుకు సంఘటిత శక్తి అవసరం కనీస వేతనాల అమలు కోసం ఉద్యమాలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల




పరిష్కారం పీఎఫ్, ఈఎస్ఐ, పింఛన్ వంటి హక్కుల సాధన మహిళా కార్మికుల భద్రత, సమాన వేతనాల కోసం పోరాటం ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కార్మికులకు చేసిన సేవలు ఏఐటీయూసీ అనేక సందర్భాల్లో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలు సాధించిందని తెలిపారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉద్యోగ భద్రత లేమి వంటి సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తోందన్నారు. ముగింపు మహాసభలో పలువురు కార్మిక నాయకులు, సంఘ సభ్యులు పాల్గొని కార్మికుల ఐక్యతే శక్తి అని పిలుపునిచ్చారు. మండల స్థాయిలో ఏఐటీయూసీని మరింత బలోపేతం చేసి, ప్రతి కార్మికుడి సమస్యకు పరిష్కారం చూపే దిశగా పనిచేయాలని తీర్మానించారు. ఈ మహాసభ కొలిమిగుండ్ల




మండలంలో కార్మిక ఉద్యమానికి నూతన ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు నంద్యాల జిల్లా సిపిఐ సెక్రెటరీ రంగనాయుడు, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు సంజీవులు, బనగానపల్లె నియోజకవర్గం ఏఐటీయూసీ ఇన్చార్జి శివ బాలకృష్ణ, సిపిఐ బనగానపల్లె సెక్రెటరీ శివయ్య, కళిముల పట్టణ కార్యదర్శి సూరి, అవుకు ఏఐటీయూసీ,సెక్రటరీ నాగాంజనేయులు, రైతు సంఘం అధ్యక్షుడు పుల్లయ్య,ఆశ జిల్లా సెక్రటరీ వెదవతి ఇంకా ఏఐటీయూసీ అభిమానులు, కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, రైతు సంఘం నాయకులు మొదలగువారు పాల్గొనడం జరిగినది.

# బ్రహ్మంగారిమఠంలో వైభవంగా 12వ పీఠాధిపతి పట్టాభిషేకం

**ఒకే తాటిపైకి విశ్వబ్రాహ్మణులు: ఏకీకృత సంఘం ఏర్పాటుకు కీలక తీర్మానం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 12వ మఠాధిపతిగా శ్రీ శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి పట్టాభిషేక మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ఉభయ రాష్ట్రాల నుంచి ప్రముఖులు, భక్తులు భారీగా తరలివచ్చారు. హాజరైన ప్రముఖులు –శుభాకాంక్షల వెల్లువ నూతన మఠాధిపతిగా బాధ్యతలు చేపట్టిన వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారిని దర్శించుకుని, ఆశీస్సులు పొందిన వారిలో పలువురు ప్రముఖులు ఉన్నారు: కమ్మరి పార్వతమ్మ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్. సిరికొండ మధుసూదనాచారి గారు: తెలంగాణ తొలి శాసనసభాపతి మరియు తెలంగాణ శాసనమండలి



ప్రతిపక్ష నాయకులు. సోమల గురు ప్రసాద్ ఆచార్య గారు: సీనియర్ న్యాయవాది. కే.ఎం. కిరణ్ కుమార్ : అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, క్రైమ్ బ్రాంచ్, హైదరాబాద్. ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు: కుర్లపల్లి రంగాచారి మరియు వడ్ల శ్రీనివాస్. వీరితో పాటు పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు, స్వామివారి భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. విశ్వబ్రాహ్మణ ఐక్యతకు నాంది: ఏకీకృత సంఘం వైపు అడుగులు పట్టాభిషేక మహోత్సవం అనంతరం, స్థానిక విశ్వకర్మ అన్నదాన సత్రం నందు విశ్వబ్రాహ్మణ సంఘీయులు మరియు వివిధ



సంఘాల నాయకులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుల బాంధవ్యాలను, సామాజిక ఐక్యతను పటిష్టం చేయడంపై చర్చించారు. ముఖ్య తీర్మానం: విడివిడిగా ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘాలన్నింటినీ కలిపి, ఒకే ఏకీకృత సంఘంగా ఏర్పాటు చేయాలని పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నిర్ణయంపై సమాజంలోని అన్ని వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ చారిత్రాత్మక తీర్మానం విశ్వబ్రాహ్మణుల భవిష్యత్తు ప్రగతికి, హక్కుల సాధనకు ఒక బలమైన పునాదిగా మారుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నగదు రహిత ఆరోగ్య పథకంలో ఉపాధ్యాయుల వాటా బేసిక్ పేలో 1.5 నుండి 0.5 శాతం కు తగ్గించాలి

**టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్.**

**కేసముద్రం, ఫిబ్రవరి 26**

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన నగదు రహిత ఆరోగ్య పథకం నిజంగా అభినందనీయం అయినప్పటికీ ఈ పథకం అమలుకై ఉద్యోగస్తుల జీతం మూల ధనంలో 1.5 శాతం ప్రతి నెల కోత విధించడం సమంజసం కాదని, ప్రభుత్వం తక్షణమే పునఃసమీక్ష జరిపి నిమిత్తమాత్రంగా 0.5 శాతం ఉండేలా చర్య తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో కేసముద్రం(వి) ప్రాథమిక పాఠశాలలో, ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహరాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వంలో భాగమేనని, వీరి సంక్షేమం చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, వీరికి వైద్యాన్ని ఉచితంగా అందించాల్సి ఉందని, కానీ ఉద్యోగుల నుండి ప్రతి నెల వారి వాటా రూపంలో అధికంగా జీతంలో కోత విధించడం అన్యాయమేనన్నారు. ఇది ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ చేసినట్లుగానే ఉందని అభిప్రాయపడ్డారు. అంతే కాదు పెన్షన్ లేని (సిపిఎస్) ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ అనంతరం వారికి పెన్షన్ రానందున ఏ విధంగా ఈ నగదు రహిత వైద్యాన్ని అందిస్తారో స్పష్టత లేదన్నారు. వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ఏ విధంగా హామీ ఇస్తుంది? అని ప్రశ్నించారు. ఇది కేవలం ఆర్థిక అంశం మాత్రమే



కాదుఉద్యోగుల భవిష్యత్తు భద్రత, కుటుంబాల సంక్షేమం కూడా ఇందులో భాగమేనని అన్నారు. అలాగే ఈ పథకాన్ని కస్తూరిబా, మోడల్ స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు భూక్య శ్రీను, విజయ్, సురేష్ కుమార్, రమాదేవి, సోమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదేళ్ల బాలిక హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

**తీర్పు వెలువరించిన కర్నూలు జిల్లా అదనపు సెషన్స్ కోర్టు**

**నిందితుడికి రూ.7,000 జరిమానా.. పోలీసుల కృషిని అభినందించిన ఎస్పీ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు జిల్లా ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు పదేళ్ల క్రితం సంచలనం సృష్టించిన ఎనిమిదేళ్ల బాలిక హత్య కేసులో ప్రధాన నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. ఈ మేరకు కర్నూలు ఒకటవ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి పి. కమల దేవి గురువారం తుది తీర్పును వెలువరించారు. కేసు నేపథ్యం ఇదే.. 2016వ సంవత్సరంలో కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందిన ముల్లా ముర్తుజావలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గూడూరు గ్రామానికి చెందిన 8 ఏళ్ల బాలికను అపహరించి, అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటనపై అప్పట్లో ఉలిందకొండ పోలీసులు క్రైమ్ నెం. 76/2016 కింద ఐపీసీ సెక్షన్లు 302, 201, 379 తీ/ష 109 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఎర్రకత్వ గ్రామానికి చెందిన బోయ గిడ్డయ్య అలియాస్ సంతెన్న (60), గూడూరుకు చెందిన బోయ తలారి రంగడు (35) నిందితులుగా ఉన్నారు. కోర్టు తీర్పు వివరాలు: సుదీర్ఘ విచారణ అనంతరం, సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నిందితుడు బోయ గిడ్డయ్యను దోషిగా నిర్ధారించారు. శిక్ష: దోషికి జీవిత కాల కారాగార శిక్ష (జీవిత ఖైదు). జరిమానా: రూ. 7,000/- జరిమానా విధించారు. ఒకవేళ జరిమానా చెల్లించని యెడల అదనంగా మరో 2 నెలల 15 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. విముక్తి: మరో నిందితుడు బోయ తలారి రంగడుపై సాక్ష్యాధారాలు సరిగ్గా లేకపోవడంతో కోర్టు అతడిని నిర్దోషిగా విడుదల చేసింది. పోలీసు యంత్రాంగానికి అభినందనలు: ఈ కేసులో పక్కాగా దర్యాప్తు నిర్వహించి, నిందితుడికి శిక్ష పడేలా చార్జ్ షీట్ దాఖలు చేసిన అప్పటి కర్నూలు రూరల్ సి.ఐ నాగరాజు యాదవ్ కృషిని న్యాయస్థానం గుర్తించింది. అలాగే, ప్రస్తుత కర్నూలు రూరల్ సి.ఐ ఎం. చంద్రబాబు నాయుడు, ఉలిందకొండ ఎస్.ఐ ధనుంజయ, కోర్టు కానిస్టేబుల్స్ సమన్వయంతో కేసును తార్కిక ముగింపుకు చేర్చినందుకు గానూ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# తాత జ్ఞాపకార్థం సేవా మార్గంలో “వేం“ మనవళ్లు

**అర్పణపల్లి, కిష్టపురం తండాలో రూ.40 వేల విలువైన బల్లాల పంపిణీ.**

**కేసముద్రం, ఫిబ్రవరి 26**



పెద్దల జ్ఞాపకాన్ని కేవలం సంస్మరణలకు పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా నిలబెట్టిన ఒక ఆదర్శ ఘటన అర్పణపల్లి గ్రామంలో వెలుగుచూసింది. గ్రామానికి చెందిన వేం పురుషోత్తం రెడ్డి స్మారకార్థంగా ఆయన మనవళ్లు అర్ణవ్ కృష్ణరెడ్డి, అవ్యాన్ రెడ్డి కలిసి సుమారు రూ.40 వేల విలువైన బల్లాలను అర్పణపల్లి గ్రామ స్మశానం వాటికలో, కిష్టపురం తండాలో ఏర్పాటు చేశారు. స్మశాన వాటికలో అవసరాన్ని గుర్తించి గ్రామ స్మశాన వాటికకు వచ్చే మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు నిలబడి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు విశ్రాంతి తీసుకునేందుకు సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న సమస్యకు పరిష్కారంగా సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేశారు. అలాగే కిష్టపురం తండాలో గ్రామ పంచాయతీలో ప్రజలకు ఉపయోగపడేలా బల్లలు అందజేశారు. అక్కడి ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. చిన్నతనంలోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేం పురుషోత్తం రెడ్డి మనవళ్ళను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

# విధి నిర్వహణలో 27 వసంతాలు పూర్తి చేసుకున్న కేసముద్రం తహశీల్దార్

**శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ శ్రీనివాస్ నాయక్.**




**కేసముద్రం, ఫిబ్రవరి 26**

రెవెన్యూ శాఖ ఉద్యోగంలో చేరి పని చేసిన ప్రతిచోట ప్రజల మన్ననలు పొందిన కేసముద్రం తహశీల్దార్ జి.వివేక్ విధి నిర్వహణలో 27 వసంతాలు పూర్తి చేసుకున్నారు. గురువారం కేసముద్రం తహశీల్దార్ కార్యాలయంలో నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మొదటి పోస్టింగ్ జనగామలో ప్రారంభమై నేలకొండపల్లి లాంటి ప్రముఖ మండలాలలో ప్రజలకు సేవలందించి కేసముద్రంలో 27 వసంతాలు పూర్తి చేసుకోవడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. చివరి వరకు ఇలాగే ప్రజలకు నిస్వార్థ సేవలు అందించాలని కోరుకున్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ :ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్



**ఆత్మకూరు.ఎస్, ఫిబ్రవరి 26 :**

ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని ఆత్మకూరు.ఎస్ ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా.. ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని ఆత్మకూరు.ఎస్ ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నియమాల పట్ల ప్రజలకు సూచనలు చేశారు. అధిక వేగం, మద్యం మత్తులో, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. వాహన పరిమితికి మించి ప్రయాణికులను, వస్తువులను రవాణా చేయకూడదని, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదరని ఎస్ఐ పేర్కొన్నారు.

## జూలపల్లిలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**జూలపల్లి, ఫిబ్రవరి 26 :**

గ్రామాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం 23 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులకు రూ. 23, 27, 697 లక్షలు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ గిరి, సర్పంచులు పాటకుల అనూష, పుల్లూరి ప్రశాంతి, తొగరు శ్రీనివాస్, దండె వెంకటేశం, నాంపెల్లి సంపత్ కుమార్, పెంట కిషోర్, ధూళికట్ట మాజీ సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, నాయకులు కొమ్మ పోశాలు, బొజ్జ శ్రీనివాస్, మల్లారపు సంతోష్, లోక జలపతి రెడ్డి, శాతళ్ల కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్



**వెల్దండ ఫిబ్రవరి 26 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం నాణ్యమైన విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించాలని సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ అన్నారు. గురువారం బొల్లంపల్లి ప్రాథమిక పాఠశాల, చల్లపల్లి, ఈదమ్మ బండ తండా ప్రాథమిక పాఠశాలలను ఉప సర్పంచ్ రామకృష్ణ, కార్యదర్శి అన్నపూర్ణ లతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, ప్రభుత్వ పాఠశాలల లోని విద్యార్థులకు అత్యున్నత స్థాయి, నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అనంతరం పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ ,మలేరియా లాంటి విష జ్వరాలు సోకుతాయని, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్కావెంజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయురాలు, మరియు నాయకులు ఆలంపల్లి కృష్ణ, ముత్య నాయక్, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు రాజమణి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వర్తించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**లీకేజీలు గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి**

**ప్రతిరోజు తాగునీటి నాణ్యతలను తనిఖీ చేయాలి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

తాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడానికి ఇంజినీరింగ్ విభాగ అధికారులు, సచివాలయ, తాగునీటి సరఫరా విభాగ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగ అధికారులతో పాటు జూమ్ ద్వారా అమినిటీస్ కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. కర్నూలు నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అతిసారం ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు ఉదయం అన్ని సచివాలయాల పరిధిలో అమినిటీస్ కార్యదర్శులు, తాగునీటి సరఫరా సిబ్బంది సంయుక్తంగా క్లోరిన్ పరీక్షలు



నిర్వహించాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని, ఆర్‌సి రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న పైప్‌లైన్ల తొలగింపులో జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. గృహాల వద్ద సైతం డ్రైనేజీ కాలువల్లో పైప్‌లైన్ లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి ఫిర్యాదులు, పత్రికల్లో వార్తలు వచ్చేంత వరకు వేచి ఉండకుండా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు ప్రజల్లో



తిరిగితేనే సమస్యలు స్పష్టంగా తెలుసుకుంటామని, ఏఈలు, డిఈలు అమినిటీస్ కార్యదర్శులతో కలిసి ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని, నిధుల లభ్యతను బట్టి గుత్తేదారులకు బిల్లులు మంజూరు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, క్రిష్ణలత, శ్రీనివాసన్, సూపరింటెండెంట్ మంజూర్ బాష, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైష్ణవి, ఖాసీం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం ఇవ్వాలి

**జల్లే జయరాజ్ సిఐటియు మండల కార్యదర్శి.**

**కేసముద్రం, ఫిబ్రవరి 26**

గురువారం కేసముద్రం మండల కేంద్రంలోని వెంకటగిరి, కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలను సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ సందర్శించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెలకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి, అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ అవుట్ తగ్గించడంలో, మధ్యాహ్న భోజన పథకం పేద, మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, డ్రాప్ అవుట్ లు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం బాధాకరమన్నారు. ఇప్పటికీ చాలా పాఠశాలల్లో వంట గదులు లేక చెట్ల కిందనే వంటలు వండడం వల్ల అన్నం ఉడికి ఉడకక కొన్నిచోట్ల విద్యార్థిని విద్యార్థులు అన్నం తినలేని సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. పాఠశాలల్లో మెనూ ప్రకారంగా వారానికి మూడుసార్లు ఎగ్స్ ఇవ్వాలని ఉన్న ఒక్కో కోడి గుడ్డు ధర 8 రూపాయలు ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఆరు రూపాయలు చెల్లిస్తున్నారని, దీనివల్ల ఒక్కో కోడిగుడ్డుకు రెండు రూపాయల చొప్పున కొనుగోలు చేసి కార్మికులు విద్యార్థులకు వడ్డిస్తున్నారని, ఇట్టి భారం మధ్యాహ్న భోజన కార్మికులపై పడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నెలకు రూ.3 వేల రూపాయల వేతనం పూర్తిగా పడటం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని వంట గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సప్లై చేయాలని, వంట గదులు లేని చోట వంట గదులు నిర్మించాలని,



పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం ఈశ్వరమ్మ, మునిగే సావిత్ర, గడ్డం కోమల పాల్గొన్నారు.

# ఏడాది అంటివి.. రెండేళ్లు దాటిపాయె

**కొడిమ్యాల, ఫిబ్రవరి 25:**

కొడిమ్యాల మండలంలో ఆయకట్టేతర గ్రామాలైన తిర్మలాపూర్, సంద్రల్లపల్లి, హిమ్మత్‌రావుపేట, రామ్‌సాగర్, డబ్బుతిమ్మాయిపల్లి సాగునీటికి తండ్లాడుతున్నాయి. వానకాలం వర్షాలతోపాటు బావులు, బోర్ల ఆధారంగా సాగు చేస్తున్నా.. యాసంగిలో పంటలు కాపాడుకోలేక కన్నీళ్లు మిగులుతున్నాయి. అయితే పోతారం రిజర్వాయర్ నుంచి కెనాల్ నిర్మించి నీరందించాలని కొన్నేండ్లుగా రైతులు డిమాండ్ చేస్తుండగా, నాటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కొడిమ్యాల మండలంలో ఐదు గ్రామాల్లో సాగునీటి కటకట బీఆర్ఎస్ హయాంలో గ్రావిటీ కాలువ కోసం భూసేకరణ పూర్తి.. కాంట్రాక్టర్ టెండర్ రద్దుతో ఆగిన ప్రక్రియ ఏడాదిలోగా పూర్తి చేస్తానని మాటిచ్చి మరిచిన ఎమ్మెల్యే సత్యం. యాసంగిలో ప్రశ్నార్థకంగా సాగు... కొడిమ్యాల మండలంలో ఆయకట్టేతర గ్రామాలైన తిర్మలాపూర్, సంద్రల్లపల్లి, హిమ్మత్‌రావుపేట, రామ్‌సాగర్, డబ్బుతిమ్మాయిపల్లి సాగునీటికి తండ్లాడుతున్నాయి. వానకాలం వర్షాలతోపాటు బావులు, బోర్ల ఆధారంగా సాగు చేస్తున్నా.. యాసంగిలో పంటలు కాపాడుకోలేక కన్నీళ్లు మిగులుతున్నాయి. అయితే పోతారం రిజర్వాయర్ నుంచి కెనాల్ నిర్మించి నీరందించాలని కొన్నేండ్లుగా రైతులు డిమాండ్ చేస్తుండగా, నాటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కానీ, స్వరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ సర్కారు, ఈ ఐదు గ్రామాల సమస్యపై దృష్టి సారించింది. ఎల్లంపల్లి బరాజ్ నుంచి పోతారం రిజర్వాయర్‌కు నీరు వస్తుండగా, అక్కడి నుంచి నీటిని తరలించి 2వేల ఎకరాలకు సాగునీరివ్వాలని ప్రతిపాదనలు చేసింది. 2018లోనే భూ సేకరణ 95 శాతం పూర్తి చేసింది. పోతారం రిజర్వాయర్ నుంచి ఏడు కిలోమీటర్ల గ్రావిటీ కాలువ నిర్మాణానికి 50 నుంచి 60 మంది రైతుల నుంచి భూ సేకరణ పూర్తి చేసి పరిహారం కూడా చెల్లించింది. అయితే టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదు. టెండర్ తక్కువ పాడానని, మెటీరియల్ ధరలు పెరిగాయని రద్దు చేసుకోగా.. ఆ తర్వాత కొన్ని కారణాలతో మళ్లీ టెండర్ వేయలేదు. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. గెలిచిన ఏడాదిలోగా కెనాల్ నిర్మిస్తానని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిపల్లి సత్యం హామీ ఇచ్చినా.. అది ఆచరణకు నోచలేదు. ఆయన చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచి రెండేళ్లు గడుస్తున్నా పనులు ప్రారంభించలేలేదు. ఎమ్మెల్యే మాటిచ్చి తప్పారని రైతులు ఆరోపిస్తున్నారు. వానకాలం సీజన్‌లో ఐదు గ్రామాల పరిధిలో వెయ్యి ఎకరాలకుపైగా సాగు చేస్తున్నా యాసంగిలో బావులు, బోర్ల మీద ఆధారపడుతున్నా 500 ఎకరాలు కూడా సాగవడం లేదని ఆవేదన చెందుతున్నారు. నడి ఎండల్లో భూగర్భజలాలు అడుగంటి చాలా వరకు పొలాలు ఎండిపోతున్నాయని, వేసిన పంటలు సగం కూడా చేతికి రావడం లేదని కన్నీరు పెడుతున్నారు. ఎమ్మెల్యే మాట నిలబెట్టుకోవాలని, కాలువ పనులు త్వరగా పూర్తి చేయించి సాగునీరందించాలని వేడుకుంటున్నారు. ఈ సమస్యపై ఎల్లంపల్లి ఈఈ సంతుప్రకాశ్ మాట్లాడుతూ.. నూతన కెనాల్ నిర్మాణంతోపాటు పక్క మండలంలో మిగిలిపోయిన కాలువ పనులు పూర్తికి 92.50 కోట్లతో నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపామని చెప్పారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పోతారం రిజర్వాయర్ దగ్గర మూడు నుంచి నాలుగు ఎకరాలు సేకరించాల్సి ఉందని, భూ సేకరణ కోసం ప్రభుత్వానికి విన్నవించామని చెప్పారు. యాసంగిల నీళ్లు ఎల్లుతలేవు.. నాకు ఊళ్లే ఎడెకరాల 50 గుంటల భూమి ఉన్నది. వానకాలంలో మొత్తం భూమి సాగు చేస్త. కానీ, యాసంగిలో నీళ్లు ఎల్లక నాలుగెకరాలల్ల పంటలు వేస్తున్న. తలాపునే నీళ్లు ఉన్నా వాడుకోలేని పరిస్థితి మాది. కెనాల్ కోసం బీఆర్ఎస్ సర్కారు భూ సేకరణ చేసింది. కానీ, పనులు కాలేదు. ప్రభుత్వాలు మారుతున్నా మా పరిస్థితి అలాగేఉంది. ప్రభుత్వ పెద్దలు స్పందించి కెనాల్ నిర్మించి నీరందించాలి. డబ్బు గౌతంరెడ్డి, రైతు (డబ్బుతిమ్మాయిపల్లి) హామీ ఏమైందో ఎమ్మెల్యే చెప్పాలి. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచారానికి మా ఊరు డబ్బుతిమ్మాయిపల్లికి వచ్చిండు. గెలిచిన ఏడాదిలోగా కాలువ పూర్తి చేసి సాగునీరందిస్తానని హామీ ఇచ్చిండు. కానీ, రెండేండ్లయినా ఇటువైపు రాలే.



అది ఆచరణకు నోచలేదు. ఆయన చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచి రెండేళ్లు గడుస్తున్నా పనులు ప్రారంభించలేలేదు. ఎమ్మెల్యే మాటిచ్చి తప్పారని రైతులు ఆరోపిస్తున్నారు. వానకాలం సీజన్‌లో ఐదు గ్రామాల పరిధిలో వెయ్యి ఎకరాలకుపైగా సాగు చేస్తున్నా యాసంగిలో బావులు, బోర్ల మీద ఆధారపడుతున్నా 500 ఎకరాలు కూడా సాగవడం లేదని ఆవేదన చెందుతున్నారు. నడి ఎండల్లో భూగర్భజలాలు అడుగంటి చాలా వరకు పొలాలు ఎండిపోతున్నాయని, వేసిన పంటలు సగం కూడా చేతికి రావడం లేదని కన్నీరు పెడుతున్నారు. ఎమ్మెల్యే మాట నిలబెట్టుకోవాలని, కాలువ పనులు త్వరగా పూర్తి చేయించి సాగునీరందించాలని వేడుకుంటున్నారు. ఈ సమస్యపై ఎల్లంపల్లి ఈఈ సంతుప్రకాశ్ మాట్లాడుతూ.. డబ్బుతిమ్మాయిపల్లి సాగునీటికి తండ్లాడుతున్నాయి. వానకాలం వర్షాలతోపాటు బావులు, బోర్ల ఆధారంగా సాగు చేస్తున్నా.. యాసంగిలో పంటలు కాపాడుకోలేక కన్నీళ్లు మిగులుతున్నాయి. నూతన కెనాల్ నిర్మాణంతోపాటు పక్క మండలంలో మిగిలిపోయిన కాలువ పనులు పూర్తికి 92.50 కోట్లతో నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపామని చెప్పారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పోతారం రిజర్వాయర్ దగ్గర మూడు నుంచి నాలుగు ఎకరాలు సేకరించాల్సి ఉందని, భూ సేకరణ కోసం ప్రభుత్వానికి విన్నవించామని చెప్పారు. తట్టెడు మట్టి తీయలే. నాకు పదెకరాల పొలం ఉన్నది. వానకాలం మొత్తం సాగు చేసిన. కానీ ఇప్పుడు బావిలో నీళ్లు ఎల్లే పరిస్థితి లేదు. నాలుగు నుంచి ఐదు ఎకరాలు మాత్రమే పంటేసిన. పుంద్ర అమర్‌నాథ్‌రెడ్డి, రైతు (డబ్బుతిమ్మాయిపల్లి).

# చనిపోయిన గొప్పవారా-బతికి ఉన్న సామాన్యులా

పల్లె వెలుగు

భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో బాగా గుర్తుపెట్టుకోవాల్సిన నాయకులందరిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఒకరు. దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోంశాఖ మంత్రిగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అతి కొద్ది కాలంలో ఆయన చేసిన అతి గొప్ప పని.. భారతదేశాన్ని ఏకం చేయటం. భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో బాగా గుర్తుపెట్టుకోవాల్సిన నాయకులందరిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఒకరు. దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోంశాఖ మంత్రిగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అతి కొద్ది కాలంలో ఆయన చేసిన అతి గొప్ప పని.. భారతదేశాన్ని ఏకం చేయటం. ఎందుకంటే మిగతా దేశాలను కూడా కలుపుకొని అతిపెద్ద రాజ్యాన్ని రాముడు పాలించాడంటారు. అయితే ఆ తర్వాత ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడి కాలానికే భారతీయం 54 దేశాలుగా స్థిరపడింది. ఆయా దేశాల భౌగోళిక వివరాలు, రాజ్యాల పేర్లు, పాలించిన వంశాలు, ఆ వంశాల్లోని రాజులు-అన్ని వివరాలు వ్యాసమహర్షి మహాభారతంలో దొరుకుతాయి. భారతదేశమని మనం ఇప్పుడు పిలుస్తున్న విశాల ప్రాంతం కూడా అనేక దేశాలుగా, రాజ్యాలుగా విడిగానే ఉండి కాలక్రమేణా వివిధ భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఏర్పడ్డాయి. అయితే విదేశీ దండయాత్రలు, ముఖ్యంగా బ్రిటిష్ వారి పరిపాలనతో భారతదేశ భూభాగం మీద ఉన్న రాష్ట్రాలన్నీ ఏకమై ఒక్క దేశంగా ఏర్పడ్డాయి. అయితే చిన్న చిన్న రాజ్యాలు, సంస్థానాలు అలాగే వారసత్వ పాలనలో ఉండేవి. దేశాన్ని ఒక్కటిగా బలోపేతం చేయటానికి స్వాతంత్ర్యం తర్వాత సర్దార్ పటేల్ చేసిన కృషి అమోఘం. ఈ చిన్న చిన్న రాజ్యాలు, సంస్థానాల పాలకులకు తగిన భరణం చెల్లించి అధికారాన్ని కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తెచ్చారు సర్దార్ పటేల్. అయితే, ఈ కష్టతరమైన పని కంటే పదునైన, గొప్పదైన మాట ఒకటి అన్నారు ఆయన. ఇప్పటి ప్రజల ఇండ్లు కూల్చి, చనిపోయిన నాయకుల విగ్రహాలు పెడుతామంటున్న నేటి అజ్ఞానపు నాయకులకు పటేల్ మాట చెంపపెట్టు లాంటిది. దేశాన్ని సర్దార్ పటేల్ ఏకం చేయటానికి, సాధించిన ఆ విజయానికి గుజరాతీలు పొంగిపోయి, కట్టకట్టుకుని ఢిల్లీ వెళ్లి ఆయనను కలిశారు. తమ రాష్ట్రంలో ఆయనది పెద్ద విగ్రహం పెడుతామని ఉత్సాహంగా చెప్పారు. దానికి ఆయన చెప్పిన సమాధానం విని నీరుగారిపోయారు ఆ గుజరాతీ బృందంలోని వాళ్లు. 'ఈనాడు మీరు నా విగ్రహం పెడుతారు. అయితే ఒక 50 ఏండ్ల తర్వాత రోడ్డు మీద వెళ్తున్నప్పుడు ఒక చిన్న పిల్లవాడు నా విగ్రహాన్ని చూపించి.. ఆయన ఎవరు నాన్నా? అని తన తండ్రిని అడుగుతాడు. చదువుకోని ఆ తండ్రి



విచారంగా 'నాకు తెలియదు బేటా' అంటాడు. అందుకే నా గురించి చరిత్రలో ఉండాలి గానీ, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రోడ్డు మీద వచ్చే పోయే వారికి అడ్డంగా విగ్రహం లాగ ఉండటం నాకు ఇష్టంలేదు. విగ్రహం బదులు ఒక పాఠశాల స్థాపించి, నా గురించి ఒక పాఠ్యాంశం పెట్టండి. కనీసం చదువుకున్న వాళ్లకు నేనెవరో తెలుస్తుంది' అని సర్దార్ పటేల్ చెప్పారు. మరి మన అజ్ఞానపు నాయకులు, ముఖ్యంగా చదువులేని, తెలివిలేని వారు వేల కోట్లు వెచ్చించి పటేల్ విగ్రహం పెట్టారు. ఆ ధనంతో పటేల్ ఆశయానికి తగ్గట్టు ప్రభుత్వ పాఠశాలలు పెట్టి, అందరు పిల్లలకు 12వ క్లాసు వరకు తప్పనిసరి విద్యా విధానం ప్రవేశపెడితే పటేల్ ఎవరో అందరికీ తెలుస్తుంది కదా! నిజంగా గొప్పవారి విగ్రహాలు అలా ఏ ఆచ్ఛాదనా లేకుండా ఉండటం చూస్తే చాలా బాధ కలుగుతుంది. గొప్ప ఇంగ్లీష్ రచయిత ఆస్కార్‌వైల్డ్ రాసిన 'హ్యాపీ ప్రిన్స్' కథ గూగుల్‌లో దొరుకుతుంది, ఎవరైనా చదవవచ్చు. పేదవారి కష్టాలు పట్టించుకోకుండా రత్నాలు, మాణిక్యాలతో తన విగ్రహం చేసి పెట్టడం ఆ ప్రిన్స్‌కు ఎంత బాధ కలిగిస్తుందో తెలుస్తుంది. ఇక అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్ల నుంచి ఈ అనాగరిక పద్ధతులే యథేచ్ఛగా సాగుతున్నాయి. తెలంగాణను నిర్ద్వంద్వంగా వ్యతిరేకించి, శతృపార్టీ తెలుగుదేశంతో కలిసి నాటకాలాడి, వందల మంది యువత ఆత్మహత్యలకు కారణమైన అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం ఇక్కడ, మనకు అవసరమా? తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను వెలిబుచ్చే పాట పాడనన్న బాలసుబ్రహ్మణ్యం విగ్రహం నగరం నడిమధ్యన పెట్టడం దేనికి సంకేతం? 2014లో విడిపోయి రాష్ట్రమయ్యాక కూడా, ఆ ప్రాంతానికి తరలివెళ్లి స్థిరపడే ప్రేమలేని బాలసుబ్రహ్మణ్యానికి తమదికాని తెలంగాణ మీద ద్వేషం మాత్రం పుష్కలంగా ఉంది కదా! మరి వీళ్లంతా తెలంగాణ ప్రజా జీవితానికి ఏం ఒరగబెడుతారు? జీవితం అనేది అదానీ, అంబానీలకు ఎంత విలువైనదో, సిమెంట్, కంకర మోసి వారి భవనాలు కట్టే కూలీలకు కూడా అంతే విలువైనది. న్యాయంగా మాట్లాడితే కూలీలదే ఎక్కువ విలువైనది. సబర్మతి ఆశ్రమంలో ఉండేవారు ఎవరి పని వారే కాక, ఆశ్రమం శుభ్రం చేసే పని కూడా చేయాలన్నది గాంధీ సిద్ధాంతం. గొప్పవారు తమ పిల్లలకు అది తెలియాలని కొన్ని రోజులు వారిని ఆశ్రమానికి పంపేవారు. బజాజ్ కుటుంబం నుంచి ఒక 20 ఏండ్ల అబ్బాయిని అతని తండ్రి ఆశ్రమానికి పంపాడు. అతి కష్టం మీద తన బట్టలు ఉతికి ఆరేసుకున్న ఆ కుర్రాడు టాయిలెట్లు మాత్రం శుభ్రపర్చనంటూ మొండికేశాడు. అప్పుడు గాంధీజీ అతన్ని పిలిచి 'ఏదైనా మలినం చేయడం గొప్ప పనా, శుభ్రం చేయటం గొప్ప పనా? అని ప్రశ్నించారు. దానితో ఆ కుర్రాడు గాంధీజీ మాటల్లోని ఆ గొప్ప సత్యాన్ని గ్రహించి, మరుగుదొడ్లు శుభ్రం చేశాడు. అంతేకాదు, ఆ తర్వాత తన వ్యాపారంతో కొంత మంది పేదవారికి కూడా చాలా సాయం చేశాడు. గాంధీజీ తన ఆత్మకథలో చాలా గొప్పవి, మంచి విషయాలు చెప్పారు. ఒక మనిషి సంస్కారం అతను తన కంటే పైస్థాయి వ్యక్తులతో ప్రవర్తించే తీరులో కాదు, తన కంటే చాలా చిన్న స్థాయి వ్యక్తులతో మెలిగే తీరులో తెలుస్తుంది అని. మరి పాలన చేతగాని నేతలు.. నగర సుందరీకరణ అని జీవం ఉన్న ప్రజల కంటే నిర్జీవ వస్తువులకు, పనికిరాని విషయాలకు ప్రాధాన్యం ఇచ్చే పనులు చేస్తుంటే ప్రజలు ఏం చేయాలి? రూ.5000 కోట్ల విగ్రహం విలువ ఎక్కువనా? 500 కుటుంబాల జీవనం విలువైనదా? ప్రభుత్వం వద్ద అన్ని డబ్బులుంటే చిన్నారులను బలి తీసుకుంటున్న గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించవచ్చు కదా! ప్రకృతిలో చీమ దగ్గర నుంచి అతిపెద్ద జంతువు వరకు అన్ని ప్రాణులు విలువైనవే! పోయిన గొప్పవారి గురించి పిల్లలకు చదువు ద్వారా చెప్పాలి కానీ, వేలకోట్లు వృథా చేసి, విగ్రహాలు నిలపటం తెలివితక్కువ పని. గాంధీజీనే పూజిస్తామని చెప్పుకునేవాళ్లకు మహాత్ముడు అనుసరించిన తత్వం 'దరిద్ర నారాయణ సేవ' అని తెలియదా? సామాన్యుల ఇండ్లు కూల్చి, తన విగ్రహం పెట్టడాన్ని గాంధీజీ హర్షిస్తారా? చదువు, సంస్కారం లేని నాయకులు ఆనందపడుతారేమో కానీ, గాంధీజీ మాత్రం ఇటువంటి పనులు చేసే వాళ్లను క్షమించరు. గొప్పవాళ్ల శాపాలు ఎలా ఉంటాయో తెలియాలంటే మహా భారతంలో పరీక్షిత్తు కథ చదవాలి. పాలకులందరూ ఒక ముఖ్యమైన విషయం గుర్తుపెట్టుకోవాలని గాంధీజీ చెప్పారు. 'పేదరికం అన్నింటి కంటే భయంకరమైన హింస. పాలకుడిని అనుకునేవాడి దృష్టి ధనవంతులకు సాయం చేయటం మీద కాదు, పేదవారికి ఉపాధి కల్పించి, లేని పక్షంలో వారి కనీస అవసరాలు తీరే వసతులు కల్పించాలి' అని. మరి కనీస వసతి కల్పించకపోగా, సామాన్యులు వారే కష్టపడి కట్టుకున్న ఇండ్లు కూల్చడమంటే గాంధీజీ ఏమంటారో ఊహించండి. పాలకులు హిరణ్య కశ్యపులు, హిరణ్యాక్షులు అయితే ప్రజలు కల్కి అవతారం ఎత్తాల్సిందే కదా!

# గోదావరిఖనిలో జాతీయ స్థాయి నృత్య పోటీలు, ఉగాది పురస్కారాలు




గోదావరిఖని, ఫిబ్రవరి :

గోదావరిఖని కేంద్రంగా 2021లో భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శతజయంతి ఉత్సవాలు, ఆజాదీకా అమృత్ మహోత్సవ్, 2024లో విభిన్న రంగాలలో రాణిస్తున్న సుమారు 125 మంది సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబాల పిల్లలను గుర్తించి, నల్ల వజ్రం జాతీయ పురస్కారాలను అందజేయడం జరిగిందన్నారు. తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మార్చి 28, 29 తేదీలలో గోదావరిఖనిలో రెండు రోజులపాటు జాతీయస్థాయి నృత్య పోటీలు, ఉగాది పురస్కారాలు, నల్ల వజ్రం అవార్డ్స్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించనున్నట్లు అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేష్, ఇష్టా జాతీయ సమితి నాయకుడు కే స్వామి తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తారా ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటుగా ఉత్తరాఖండ్, తమిళనాడు, అండమాన్ నికోబార్, అమెరికా, మలేషియా, సింగపూర్, స్విట్జర్లాండ్, తైవాన్ తదితర దేశాలలో సైతం కళోత్సవాలు నిర్వహించి, వివిధ రంగాలలో లబ్ద ప్రతిష్టులైన వారిని సముచిత రీతిన సత్కరించడం జరిగిందన్నారు. గోదావరిఖని కేంద్రంగా 2021లో భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శతజయంతి ఉత్సవాలు, ఆజాదీకా అమృత్ మహోత్సవ్, 2024లో విభిన్న రంగాలలో రాణిస్తున్న సుమారు 125 మంది సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబాల పిల్లలను గుర్తించి, నల్ల వజ్రం జాతీయ పురస్కారాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని మార్చి 28, 29 తేదీలలో గోదావరిఖని ఆర్కే గార్డెన్స్ లో ఉగాది ఉత్సవాలు, జాతీయస్థాయి జానపద, శాస్త్రీయ బృంద నృత్యాల పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు, సర్టిఫికెట్లతో సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే విద్య, వైద్యం, పాత్రికేయ, న్యాయవాద, ఉపాధ్యాయ, ఉద్యోగులు, అధికారులు తదితర రంగాలలో రాణిస్తున్న వారిని గుర్తించి ఉగాది పురస్కారాలు, నల్ల వజ్రం అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, సినీ, టీవీ నటీనటులను అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నృత్య పోటీలలో పాల్గొనదలచిన కళాకారులు మార్చి 10లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6281252369 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కళోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్, కనకం రమణయ్య, పి.చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల జిల్లా పూర్తిస్థాయి కలెక్టర్‌గా గరిమా అగర్వాల్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 26:



రాజన్న సిరిసిల్ల జిల్లా పూర్తిస్థాయి కలెక్టర్‌గా గరిమా అగర్వాల్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలన విభాగం జీవో ఆర్టీ నంబర్ 290 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి అయిన గరిమా అగర్వాల్ ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్‌గా (స్థానిక సంస్థలు) విధులను నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా ఆమె జిల్లా ఇంచార్జి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తుండగా ప్రభుత్వం ఇప్పుడు ఆమెను పూర్తిస్థాయి కలెక్టర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇంచార్జి కలెక్టర్‌గా జిల్లాలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చురుకైన పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టనుండటంతో జిల్లా మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని భావిస్తున్నారు. జిల్లా యంత్రాంగంపై ఇప్పటికే మంచి పట్టున్న గరిమా అగర్వాల్ నియామకం పట్ల స్థానిక అధికారులు, ప్రజల నుంచి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.

## మధ్యాహ్న భోజనం నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు :మున్నీ నాయక్

పోతంగల్ ఫిబ్రవరి 26 :



మధ్యాహ్న భోజనం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మండల ప్రత్యేక అధికారి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మున్ని నాయక్ హెచ్చరించారు. పోతంగల్ మండల కేంద్రంలోని ఉర్దూ జడ్పిహెచ్ఎస్ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి మున్ని నాయక్, ఎంపీడీవో చందర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం బియ్యం పరిశీలించిన ఆయన దాంట్లో ఉన్న వ్యర్థాలు చూసి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులు అనారోగ్యం పాలైతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇలాంటి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యతమైన భోజనం కూరగాయలు, కూరలు వండి పెట్టాలని ఇంచార్జీ హెచ్ఎం కు సూచించారు. అనంతరం విద్యార్థులతో, ఉపాధ్యాయులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రమాదంలో గ్రామ వార్డు సచివాలయాలు

పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్ గ్రామ-వార్డు సచివాలయ వ్యవస్థపై పీపుల్స్ పల్స్ పరిశోధనా సంస్థ నిర్వహించిన సమగ్ర క్షేత్ర స్థాయి సర్వే ఫలితాలను ఇటీవల విడుదల చేసింది. 2025 డిసెంబర్ 1 నుండి 2026 జనవరి 20 మధ్య నిర్వహించిన ఈ అధ్యయనం, ఉత్తరాన ఇచ్ఛాపురం నుండి దక్షిణాన తడ వరకు తీర ప్రాంత గ్రామాలు, రాయలసీమ జిల్లాలు, మారుమూల గిరిజన తండాలతో సహా రాష్ట్రవ్యాప్తంగా సాగింది. పరిశోధనా బృందం సచివాలయ సిబ్బంది, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, లబ్ధిదారులు, సామాన్య పౌరులతో సహా 1,200 మందికి పైగా భాగస్వాములతో ముఖాముఖి నిర్వహించింది. ప్రాథమిక సమాచారం, రికార్డుల పరిశీలన, లోతైన ఇంటర్వ్యూల ఆధారంగా రూపొందించిన ఈ ఐదు అధ్యాయాల నివేదిక, 2019లో గొప్ప ఆశలతో ప్రారంభమై, ప్రస్తుతం తన అసలు లక్ష్యం నుండి పక్కకు దారితప్పిన వ్యవస్థపై నిష్పాక్షికమైన అంచనాను అందిస్తున్నది. వాగ్దానం వర్సెస్ క్షేత్రస్థాయి వాస్తవికత..మహాత్మా గాంధీ ఆశయమైన గ్రామ స్వరాజ్య సాధనలో గ్రామ-వార్డు సచివాలయ వ్యవస్థ ఒక విప్లవాత్మక అడుగుగా భావించబడింది. బహుళ శాఖల పరిపాలనను ప్రజల ఇంటి దగ్గరకే తీసుకురావడం, సంక్షేమ పథకాల పంపిణీలో పారదర్శకత, అవినీతి నిర్మూలన, స్థానిక ఉపాధి కల్పన, గ్రామ సభలు, పంచాయతీ రాజ్ సంస్థలకు పాలనను జవాబుదారీగా చేయడం దీని ముఖ్య ఉద్దేశం. ప్రారంభంలో, ఈ వ్యవస్థ స్పష్టమైన ప్రయోజనాలను అందించింది. 15,000 పైగా సచివాలయాలు ఏర్పాటయ్యాయి. ఇందులో 1.34 లక్షల మందికి పైగా సిబ్బంది, 2.52 లక్షల మంది వాలంటీర్లు



పనిచేశారు. పెన్షన్లు నేరుగా ఇంటికే అందాయి, సర్టిఫికెట్లు వేగంగా జారీ అయ్యాయి. అనేకమంది గ్రామీణ యువతకు ప్రభుత్వ అనుబంధ ఉద్యోగాలు లభించాయి. మొదటి రెండు మూడు ఏళ్ల పాటు ఈ వ్యవస్థ విస్తృత ప్రజాదరణ పొందింది. అయితే, మా సర్వే ప్రకారం ఈ వ్యవస్థ క్రమంగా బలహీనపడింది. ప్రధానాంశాలు ఈ విధంగా ఉన్నాయి. సిబ్బందిపై ఒత్తిడి, మానసిక ఆరోగ్య సంక్షోభం 1.10 లక్షల మందికి పైగా రెగ్యులరైజ్డ్ ఉద్యోగులు వారానికి 48 గంటల కంటే ఎక్కువ సమయం పని చేస్తున్నారు. పొంతన లేని విధులు, అంతులేని సర్వేలు, ఫేషియల్ రికగ్నిషన్ హాజరులో సాంకేతిక లోపాలు, రాజకీయ జోక్యం విస్తృత అసహనానికి దారితీశాయి. తీవ్ర ఒత్తిడి, డిప్రెషన్ కారణంగా 2025లోనే సచివాలయ సిబ్బందిలో సుమారు 10 ఆత్మహత్యలు లేదా ఆకస్మిక మరణాలు నమోదయ్యాయి. వాలంటీర్ల శూన్యత 2024లో వాలంటీర్ వ్యవస్థను హఠాత్తుగా రద్దు చేయడం వల్ల చివరి మైలు వరకు సేవలు అందించడంలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒకప్పుడు ఇంటికే వచ్చే పెన్షన్లు, దరఖాస్తుల కోసం ఇప్పుడు పౌరులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఇది జాప్యానికి, అసౌకర్యానికి కారణమవుతోంది.రాజకీయ ఉదాసీనత ఎన్నికైన ప్రతినిధులు తమను పక్కన పెట్టినట్లు భావిస్తున్నారు. సచివాలయాలు తమకు సహకరించే సంస్థలుగా కాకుండా, సమాంతర అధికార కేంద్రాలుగా మారాయని వారు పేర్కొంటున్నారు. గ్రామసభ నిర్ణయాలు ఆచరణలోకి రావడం లేదు. మౌలిక సదుపాయాల లోపాలు అనేక సచివాలయాలు "జీరో-బడ్జెట్" మోడల్‌లో నడుస్తున్నాయి. నిరీక్షణ గదులు, తాగునీరు, సరైన పరిశుభ్రత వంటి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు దీనిని రాజకీయ ఘర్షణగా కాకుండా, అర్థవంతమైన సంస్కరణలకు ఒక అవకాశంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మేము ఈ కింది నిర్దిష్టమైన, ఆచరణాత్మక సిఫార్సులను సమర్పిస్తున్నాం. ఉన్నత స్థాయి స్వతంత్ర అధ్యయన కమిటీ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన 15 రోజుల్లోగా కమిటీని ఏర్పాటు చేయాలి. ఇందులో అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, పౌర సమాజం, మేధావులు మరియు .మహాత్మా గాంధీ ఆశయమైన గ్రామ స్వరాజ్య సాధనలో గ్రామ-వార్డు సచివాలయ వ్యవస్థ ఒక విప్లవాత్మక అడుగుగా భావించబడింది. బహుళ శాఖల పరిపాలనను ప్రజల ఇంటి దగ్గరకే తీసుకురావడం, సంక్షేమ పథకాల పంపిణీలో పారదర్శకత, అవినీతి నిర్మూలన, స్థానిక ఉపాధి కల్పన, గ్రామ సభలు, పంచాయతీ రాజ్ సంస్థలకు పాలనను జవాబుదారీగా చేయడం దీని ముఖ్య ఉద్దేశం. ప్రారంభంలో, పరిశోధకులకు ప్రాతినిధ్యం ఉండాలి. ఈ కమిటీ మూడు నెలల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలి. మానవీయ కోణంలో సిబ్బంది హేతుబద్ధీకరణ జనాభా ప్రాతిపదికన సిబ్బంది సర్దుబాటును (ఎ,బి,సి కేటగిరీలు) పూర్తి చేయాలి. అదనపు సిబ్బందిని నైపుణ్య పరీక్షల ద్వారా ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలి, ఎవరినీ తొలగించకూడదు.మొదటి రెండు మూడు ఏళ్ల పాటు ఈ వ్యవస్థ విస్తృత ప్రజాదరణ పొందింది.

# గడివేముల మూల పెద్దమ్మ తల నీలాల,హుండీ లెక్కింపు కార్యక్రమం






**పల్లె వెలుగు దినపత్రిక కుడివేముల**

నంద్యాల జిల్లా గడివేముల మండలం గడివేముల గ్రామంలో మూల పెద్దమ్మ అమ్మవారి దేవత దేవస్థానం నందు బహిరంగ విలయం నందు హుండీ లెక్కింపు జరిగినది,తల నీలాలు 1,92,000 శ్రీనివాసులు పాట పాడి దక్కించుకున్నారు.గత సంవత్సరము 1,70,000 పలికినది గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆదాయం 22000 పెరిగినది, ఉగాది పండుగ పురస్కరించుకుని నెల రోజుల పాటు పాటదారులకు తలనీలాలకు సంబంధించిన పూర్తి హక్కు సౌకర్యం కలిగి ఉంటుంది. అదేవిధంగా ఈరోజు అమ్మవారి హుండీ లెక్కింపు లెక్కించగా 358,220 ఆదాయం వచ్చినది తనిఖీ అధికారి పి. హరిచంద్ర రెడ్డి హనుమంతరావు,చైర్మన్ దేశం రమణ రెడ్డి,ధర్మనీకర్త టి రమేష్ బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రమణీయం శ్రీ బసవేశ్వర స్వామి రథోత్సవం

ఫోటో రైట్ అప్03: లాగుతున్నారు రథోత్సవం



**పల్లెవెలుగు-కోసిగి.**

మండల పరిధిలోని జంపాపురం గ్రామ ఆరాధ్య దైవం శ్రీ బసవేశ్వర స్వామి రథోత్సవం గురువారం రమణీయంగా , కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అర్చకులు ఈశ్వరయ్యల ఆధ్వర్యంలో స్వామివారికి ఫల , పుష్ప అలంకరణ , ఆకు పూజ , మహా మంగళ హారతులు ,తుంగభద్ర జలాల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు సీతారామిరెడ్డి ,లేపాక్షి రెడ్డి ల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రత్యేకంగా రాంపురం గ్రామం నుంచి స్వామివారికి తమలపాకులు , అరటి చెట్లతో ప్రత్యేకంగా పూజలు చేస్తారు. స్వామివారిని దర్శించుకుంటే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల్లో నమ్మకం. జంపాపురం గ్రామ ఆరాధ్య దైవం కావడంతో గ్రామంలోని ప్రతి ఇంటిలో రెండు మూడు పేర్లు బసవేశ్వర స్వామి పేరు వచ్చే విధంగా నామకరణం చేసుకుంటారు. సాయంత్రం అశేష జనవాహిని మధ్య గుడి నుంచి గ్రామ పురవీధుల గుండా రథోత్సవాన్ని లాగారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సీఐ మంజునాథ్ , ఎస్సై రమేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. వైసిపి,టిడిపి నాయకులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ రథోత్సవంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



**ఉండ్రాజవరం**

ఆనందాలు పంచు కోవడమే కాదు ఆపదలోనూ మేమంతా అండగా ఉంటామని ఆ మిత్ర బృందం విశాల హృదయాన్ని చాటుకుంది. మండలంలోని ఉండ్రాజవరం హైస్కూల్ 1998 పదవ తరగతి విద్యార్థి బృందం క్యాన్సర్‌తో బాధపడుతున్న తమ మిత్రుడు నల్ల శ్రీనివాస్ కుమారుడు అక్షరు వైద్యానికి రూ.1.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వర్రె బాబిరమేష్ మాట్లాడుతూ శ్రీనివాస్ ఆర్థిక పరిస్థితి గమనించి, తమ బ్యాచ్‌కు చెందిన పలువురు మిత్రులు స్వచ్ఛందంగా సేకరించిన నగదు, 50 కేజీల బియ్యం, అక్షరుకు బట్టలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు చెన్న శ్రీను, మట్టా శ్రీను, బేతిన శ్రీను, షేక్ షైధిల్, అబ్బిరెడ్డి శివ, మానేపల్లి వాసవి, కడించర్ల దీపిక, మంచేంశెట్టి పద్మావతి, వంగలపూడి శ్రీదేవి, చిలుకూరి నాగజ్యోతి, గరగా దుర్గా తదితరులు పాల్గొన్నారు. వర్రె బాబిరమేష్ మాట్లాడుతూ శ్రీనివాస్ ఆర్థిక పరిస్థితి గమనించి, తమ బ్యాచ్‌కు చెందిన పలువురు మిత్రులు స్వచ్ఛందంగా సేకరించిన నగదు, 50 కేజీల బియ్యం, అక్షరుకు బట్టలు అందజేసినట్లు తెలిపారు.

# మూసీ అందాలా.. రియల్టీ దందాలా!

**పల్లె వెలుగు**

మూసీ నది అందంగా ఉండాలని, కాలుష్యం, దుర్వాసన లేని నదీ జలాలు నిరంతరం ప్రవహించాలని అందరికీ ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం సుందరీకరణకు ముందు చేపట్టవలసిన పనులు ఎన్నో ఉన్నాయి. మూసీ నీటిని శుద్ధి చేయడానికి అవసరమైన ప్లాంట్లు నెలకొల్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాకోరుగా మారిపోయింది. మూసీ పరివాహక ప్రాంతాల్లోని జనావాసాలపై కన్నేసింది. సర్వేలు, తాఖీదులు, కూల్చివేతలు, స్వాధీనాల పేరుతో హైదరాబాద్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, హిల్ట్ పాలసీ,గాంధీ సరోవర్‌డ పేరు ఏదైనా ఆ పథకాల వెనుక ప్రభుత్వ పెద్దల రియల్ ఎస్టేట్ దందా దాగి ఉన్నదనే అనుమానాలు బలపడుతున్నాయి. కాంగ్రెస్ పాలకులు రాష్ట్ర ఆదాయాన్ని పెంచాల్సిన మార్గాలు అన్వేషించకుండా ప్రభుత్వ భూములను ఎడాపెడా వేలం వేయడం నిత్యకృత్యమైపోయింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములను రాత్రికి రాత్రి కబళించాలని చూసిన ప్రభుత్వ పెద్దలు, హైకోర్టు ఆదేశాలతో వెనక్కి తగ్గక తప్పలేదు. ఇక ఫార్మాసిటీకి సేకరించిన 14 వేల ఎకరాల భూమిని ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చేసింది. పారిశ్రామిక వాడల భూముల కోసం హిల్ట్ పాలసీ తెచ్చింది. ఇప్పుడు గాంధీ సరోవర్ పేరుతో మరో కొత్త ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకొచ్చింది. మూసీ నది అందంగా ఉండాలని, కాలుష్యం, దుర్వాసన లేని నదీ జలాలు నిరంతరం ప్రవహించాలని అందరికీ ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం సుందరీకరణకు ముందు చేపట్టవలసిన పనులు ఎన్నో ఉన్నాయి. మూసీ నీటిని శుద్ధి చేయడానికి అవసరమైన ప్లాంట్లు నెలకొల్పాలి. పరిశ్రమల నుంచి వెలువడుతున్న రసాయనాలు, వ్యర్థాలు, డ్రైనేజీ కలవకుండా నియంత్రించాలి. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను గోదావరి నీళ్లతో నింపి ఏడాది పొడవునా ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాలి. ఒకవేళ మురికివాడల్లో నివసించే ప్రజలను ఖాళీ చేయించాల్సి వస్తే, వారికి ఆమోదయోగ్యమైన, ప్రత్యామ్నాయ గృహ సౌకర్యాన్ని కల్పించాలి. ఆ తర్వాత మాత్రమే ప్రభుత్వం అడుగు ముందుకేయాలి. కేసీఆర్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించింది. నదీ జలాల శుద్ధి కోసం 38 సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను పూర్తిచేసి, మరో 94 ప్లాంట్ల పనులను 80 శాతం పూర్తి చేసింది. కొండపోచమ్మ సాగర్ నుంచి 30 టీఎంసీల నీళ్లను ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు తరలించే ప్రణాళిక రూపొందించింది. మూసీకి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూముల్లో సుందరీకరణ పనులు చేపట్టింది. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నది. కానీ అందుకు భిన్నంగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నది. భూములు ఇస్తారా చస్తారా అన్నట్టు వ్యవహరిస్తున్నది. నదీ గమన వైశాల్యాన్ని గుర్తించి స్థిరీకరించకుండా సంబంధం లేని దూరప్రాంతాల్లోనూ సర్వే నిర్వహిస్తున్నది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణ అంశంపై మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు 15 టీఎంసీలు, మూసీ ప్రక్షాళనకు 5 టీఎంసీల గోదావరి జలాలు తరలిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ జలాలు కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన కొండపోచమ్మ సాగర్ నుంచి తరలిస్తున్న విషయాన్ని మాత్రం దాచిపెట్టారు. ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ మొదలుకొని కరెంట్, నల్లా, రోడ్డు, డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ వంటి అనుమతులతో దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రజలపై కాంగ్రెస్ సర్కార్ హైడ్రాను ఉసిగొల్పడం తప్ప ఉభయ తారకమైన పరిష్కారాన్ని ఏనాడూ ఆలోచించలేదు. హైడ్రా చర్యలపై న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా, ఆగ్రహం వ్యక్తం చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేకపోవడం బాధాకరం. కాంగ్రెస్ పాలకులు రాష్ట్ర ఆదాయాన్ని పెంచాల్సిన మార్గాలు అన్వేషించకుండా ప్రభుత్వ భూములను ఎడాపెడా వేలం వేయడం నిత్యకృత్యమైపోయింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములను రాత్రికి రాత్రి కబళించాలని చూసిన ప్రభుత్వ పెద్దలు, హైకోర్టు ఆదేశాలతో వెనక్కి తగ్గక తప్పలేదు. ఇక ఫార్మాసిటీకి సేకరించిన 14 వేల ఎకరాల భూమిని ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చేసింది. పారిశ్రామికవాడల భూముల కోసం హిల్ట్ పాలసీ తెచ్చింది. ఇప్పుడు గాంధీ సరోవర్ పేరుతో మరో కొత్త ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్ ప్రాంతంలో ఉన్న బాపూఘాట్ వద్ద ఈసీ, మూసీ నదులు కలిసే చోట గాంధీజీ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అక్కడికి ఎగువన మూసీ, ఈసీ నదులపై నిర్మించిన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ వరకు మధ్య గల 21 కిలోమీటర్ల నదుల పరీవాహక ప్రాంతాలను కలిపి గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ మేరకు అక్కడక్కడ ఉన్న రక్షణ శాఖ భూములు అప్పగించాలని ఆ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. వాస్తవానికి బాపూఘాట్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ వరకు ఉన్న ముక్కోణ ప్రాంత మధ్య భూములన్నీ అత్యంత విలువైనవే. ఆ ప్రాంతాల్లో గజం ధర లక్షల్లో ఉంటుంది. ప్రభుత్వ భూములను వేలం వేసిన క్రమంలో ఆ ప్రాంతాల్లో ఎకరా వంద నుంచి రూ.200 కోట్ల వరకు పలికింది. ఆ వేలం పాటలో పలికిన ధరలో పోల్చుకున్నప్పుడు ప్రభుత్వం తమ భూములకు మాత్రం నామమాత్రపు పరిహారం విలువ కట్టడం అన్యాయమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా నివసిస్తున్న తాము ఎక్కడికి వెళ్లాలని నిలదీస్తున్నారు. ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ వల్ల భూములు, నివాసాలు కోల్పోతామన్న ఆందోళనతో ఇప్పటికే ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఉద్యమిస్తున్నారు. ప్రజలు ఏ పథకం గురించి ప్రశ్నించినా, ఉద్యోగులు బకాయిలు అడిగినా, ఉద్యోగ విరమణ చేసిన వాళ్లు బెనిఫిట్స్ అడిగినా వేదిక ఏదైనా రేవంత్‌రెడ్డి ఒక్కటే మాట చెప్తున్నారు.నన్ను కోసినా పైసలు లేవు. ఆదాయం అంతా అప్పుల మిత్తీలకే సరిపోతున్నది. సాయం కోసం ఢిల్లీకి పోతే చెప్పులెత్తుకుపోయే వాడిని చూసినట్టు చూస్తున్నారు అని చేతులెత్తేస్తున్నారు. కానీ లక్షన్నర కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేస్తామని, వేల కోట్ల రూపాయలతో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ చేపడుతామని హడావుడి చేస్తున్నారు. ప్రజలకు ఇవ్వడానికి పైసల్లేవంటూ చెప్పుకొస్తున్న రేవంత్‌రెడ్డి, మూసీ సంబంధిత ప్రాజెక్టుల పట్ల అత్యుత్సాహం ప్రదర్శించడం వెనుక అంతరార్థం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తమ భూములను కబళించి, కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రభుత్వ పెద్దలే కుట్రలు చేస్తే ఎలా అని నిలదీస్తున్నారు. కేసీఆర్ హయాంలో సచివాలయ సమీపంలో



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా నిర్మించిన విషయాన్ని గమనించాలని సూచిస్తున్నారు. అంతపెద్ద విగ్రహం, చుట్టుపక్కల వివిధ అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ ఒక్క అడుగు కూడా ప్రైవేట్ స్థలం సేకరించలేదని, మొత్తం ప్రభుత్వ భూమిలోనే నిర్మించారని గుర్తుచేస్తున్నారు. దేశవ్యాప్తంగా చూసుకున్నప్పుడు గుజరాత్‌లోని వడోదరా నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో నిర్జన ప్రదేశంలో నర్మదా నదీగర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం నిర్మించారని చెప్తున్నారు. అంతేకాకుండా తమిళనాడులో తిరువళ్లువర్ విగ్రహం సముద్రం మధ్య కొండపై ఉన్నదని ఉదహరిస్తున్నారు. ఇలా దేశవ్యాప్తంగా మహా విగ్రహాలు ఎన్నో ఉన్నాయని, అవి నెలకొల్పే క్రమంలో ప్రజలు నిరాశ్రయులు కాలేదని, బాధాతప్త హృదయాలతో ఎవరూ తమ ఇండ్ల నుంచి, భూములు వదిలి నిష్క్రమించలేదని గుర్తుచేస్తున్నారు. మహాత్మా గాంధీ అంటే అందరికీ గౌరవమే. ఆయన చితాభస్మం కలిపిన బాపూజీ ఘాట్ మూసీ, ఈసీ నదుల సంగమం పవిత్రమైనదే. అయితే గాంధీజీ మరణానంతరం ఆయన అస్థికలు చితాభస్మం కలిపిన నదుల సమీప ప్రాంతాల్లో భారీ నిర్మాణాలు ఏవీ లేవు. కొన్నిచోట్ల ఉన్నా అవి దాతలు, ప్రభుత్వాలు సమకూర్చిన స్థలాల్లోనే ఉన్నాయి. గాంధీజీ అస్థికలు నిమజ్జనం చేసిన ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ త్రివేణి సంగమం, కర్ణాటకలోని శ్రీరంగపట్నం కావేరి పశ్చిమవాహిని సహా ఇతర చోట్ల భారీ విగ్రహాలు లేవు. గాంధీజీ జన్మించిన పోర్బందర్‌లో, తాను నివసించిన స్వాతంత్ర్య ఉద్యమ కార్యక్షేత్రమైన సబర్మతి ఆశ్రమంలో, నిర్యాణం చెందిన ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో భారీ గాంధీజీ విగ్రహాలు లేవు. సంబంధిత సమాచారాలు తెలిపే శిలాఫలకాలు, స్థూపాలు, గ్రంథాలయాలు, ఛాయాచిత్ర, వస్తు ప్రదర్శనశాలలు మాత్రమే ఉన్నాయి. 72 అడుగుల ఎత్తయిన గాంధీజీ కాంస్య విగ్రహం బీహార్ రాజధాని పట్నాలో ఉంది. ఏర్పాటు చేసిన స్థలం చంపారన్, క్విట్ ఇండియా ఉద్యమాలకు కేంద్రమైన గాంధీ మైదాన్ ప్రభుత్వానిదే. ప్రజల నుంచి లాక్కున్నది కాదు. తెలంగాణలో ఊరూరా, వాడవాడలో గాంధీజీ విగ్రహాలు దర్శనమిస్తాయి. గాంధీజీ పేరుతో ఎన్నో సంస్థలు, నివాస ప్రాంతాలు, వీధులు కనిపిస్తాయి. ఆ మహనీయుని దైవసమానంగా భావించే ప్రజలు గాంధీ సరోవర్‌ను అడ్డుకుంటున్నారంటే అది వారి బతుకు పోరాటం. ప్రజలను ఇక్కట్లకు గురిచేసి వారి గుండెకోత పునాదిగా సరోవరాలు నిర్మించాలని గాంధీజీ ఆత్మ ప్రబోధించదు. ప్రజలను బాధపెట్టి కోట్లాది రూపాయల ఖర్చుతో గాంధీ విగ్రహం నెలకొల్పడం సమంజసం కాదని గాంధేయవాదులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గాంధీజీ పట్ల భక్తి ప్రపత్తులు ప్రకటించాలనుకుంటే విగ్రహాలు నెలకొల్పడం కంటే పరిపాలనలో ఆ మహనీయుని బోధనలు అనుసరించడం మంచిది. అదే బాపూజీకి అసలైన నివాళి.

# ఘనంగా విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు









**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం బోయలకుంట్ల మెట్ట గ్రామ సమీపంలోని అవధూత కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో గురువారం ఆశ్రమ నిర్వాహకురాలు తీయగూర రత్నమ్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగాయి. పురోహితులు గుండంపాడు నరసింహ శర్మ తోపాటు రుత్విక బృందం వేదోక్తమంగా వేకువజామున 4. 26 గంటలకు ధనుర్ లగ్నంలో విఘ్నేశ్వరుడు, బాట ఆంజనేయస్వామి, అవధూత కాశిరెడ్డి నాయన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ క్రమంలోనే గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, యంత్ర ప్రతిష్ట ,ప్రాణ ప్రతిష్ట, నేత్రోన్ మిలనశీ, వేద స్వస్తి, పూర్ణాహుతి, మహా మంగళ హారతులు, తీర్థ ప్రసాదాల వినియోగం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ దాతలు తమడ పల్లె గ్రామానికి చెందిన దూదేకుల ఉధూరమ్మ, మురారి, అర్జునాపురం గ్రామానికి చెందిన భూమా ప్రభాకరరెడ్డి, మార్కాపురం జిల్లా ముళ్లపాడు చెందిన యాలగాని రామకృష్ణలు ఈ ప్రతిష్ట మహోత్సవాలల్లో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గురు సుబ్బారుడా రథోత్సవం







ఫోటో రైట్ అప్01: అశేష జనవాహిని మధ్య లాగుతున్న రథోత్సవం
ఫోటో రైట్ అప్02: రథోత్సవం ముందు నాట్యమాడుతున్న గురవయ్యలు


పల్లె వెలుగు

కోసిగి. గ్రామంలోని రంగప్ప గట్టు వద్ద వెలసిన శ్రీ గురు సుబ్బారుడా రథోత్సవం గురువారం అశేష జనవాహిని మధ్య , కనుల పండుగ జరిగింది. ఆలయ కార్యదర్శులు మఠం చంద్రప్ప , బొంబాయి దయా,బాబు,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం నుంచి ఫల,పుష్ప అలంకరణ వంటి ప్రత్యేక పూజలు చేశారు. 63వ రథోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. వేకువ జాము నుంచి మల్లికార్జున స్వామి వారికి , గురు సుబ్బారుడా స్వాముల స్వామివారికి జలాభిషేకం , పంచామృతాభిషేకం , ఫల , పుష్ప అలంకరణ , వెండి కవచ అలంకరణ , ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయం నుంచి పెండేకల్లు. ఆంజనేయస్వామి దేవాలయం వరకు పల్లకి ఉత్సవం నిర్వహించి , ఉత్సవమూర్తిని మేళ తాళాలతో , డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. అనంతరం రథోత్సవం లాగుతారు. రథోత్సవం తరువాత భవిష్య వాణి భక్తులకు వినిపిస్తారు.ఆలయ ప్రాంగణంలో గురుపూజ మరియు అన్నదాన కార్యక్రమం చేశారు. స్వామివార్లను టిడిపి మరియు వైసీపీ నాయకులు దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# మండే కాలం -35 నుండి 36 డిగ్రీల గరిష్ట ఉషోగ్రతలు

పల్లె వెలుగు

వేసవి రాకముందే రాష్ట్రంలో ఎండలు మండుతున్న తీరు చర్చనీయాంశంగా మారింది. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో 35 డిగ్రీల సెల్సియస్ దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం నాడు పలు రాయలసీమ జిల్లాలతో పాటు, కోస్తా జిల్లాల్లో కూడా 35 నుండి 36 డిగ్రీల గరిష్ట ఉషోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసినప్పటికీ అత్యధిక జిల్లాల్లో సూర్య ప్రతాపమే కొనసాగింది. వాతావరణ శాఖ జారీ చేసిన అధికారిక ప్రకటన ప్రకారం ఈ ఏడాది మార్చి నెలలో వేసవి కాలం ప్రారంభమై మే నెలాఖరు వరకు కొనసాగాల్సి ఉండగా ఫిబ్రవరి నెలలోనే ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకరం. కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వాతావరణంలో ఈ తరహా మార్పులు కనిపిస్తున్నాయి. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం భారతదేశ చరిత్రలో అత్యంత వేడి నమోదైన సంవత్సరాల్లో ఒకటిగా నిలిచింది. ఆ సంవత్సరం మన రాష్ట్ర సగటు ఉష్ణోగ్రత సుమారు 1 నుండి 1.5 డిగ్రీల వరకు అధికంగా నమోదైనట్లు వాతావరణ విభాగ విశ్లేషణలు చెబుతున్నాయి. గత ఏడాది (2025)లో అనంతపురం, కర్నూలు, నంద్యాల, గుంటూరు జిల్లాలో 45 నుండి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే, మార్చి నెల మధ్యలోనో, ఏప్రిల్ ప్రారంభం నుండో మండే ఎండలు ఈ సారి ఫిబ్రవరిలోనే ప్రారంభం కావడం ముందస్తు హెచ్చరికగా భావించక తప్పదు. అయితే, ఇది కేవలం ఒకటి, రెండు సంవత్సరాల్లో చోటుచేసుకున్న వైపరీత్యమనుకుంటే పొరపాటు. ఒక అధ్యయనం ప్రకారం 2010 తరువాత ప్రతి ఐదు సంవత్సరాల కాలంలో దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతోంది. వడ గాలుల తీవ్రత, అవి కొనసాగే కాలవ్యవధి పెరుగుతోంది. ఆ క్రమంలోనే 2024 వేసవిలో దేశవ్యాప్తంగా వడదెబ్బ కేసులు గణనీయంగా పెరిగాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాత్కాలిక గణాంకాల ప్రకారం, దేశ వ్యాప్తంగా వడదెబ్బ కారణంగా వందల సంఖ్యలో మరణాలు



నమోదయ్యాయి. మన రాష్ట్రంలో కూడా గత వేసవిలో వడదెబ్బ కారణంగా రెండు డజన్లకు పైగా మరణాలు నమోదైనట్లు సమాచారం. ఇటువంటి ఉత్పాతాలు కేవలం వైద్య, ఆరోగ్య పరమైన అంశాలనే కాదు. సామాజిక అసమానతల్ని కూడా బట్టబయలు చేస్తాయి. నిర్మాణరంగ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి శ్రామికులు, రోడ్లపై చిన్నా చితక పనులు చేస్తూ పొట్ట పోసుకునే కష్టజీవులే వడదెబ్బ, వేడి గాలుల బాధితుల్లో అధిక సంఖ్యలో ఉండటం ఈ వాస్తవాన్నే విదితం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో నమోదుకాని మరణాలు, చికిత్సకు నోచుకోని బాధితుల సంఖ్య ఇంకా హెచ్చుగా ఉంటుంది. ఈ గణాంకాలన్నింటిని సేకరిస్తే తప్ప అత్యధిక ఉష్ణోగ్రతల వాస్తవ ప్రభావం ఎంత? అసమానతల గాఢత ఎంత అన్నది స్పష్టం కాదు. ఉష్ణోగ్రతలు పెరగడం, ఫలితంగా వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకోవడమన్నది ఇక ఎంతమాత్రం భవిష్యత్ కాలపు హెచ్చరిక కాదు. వర్తమానపు వాస్తవంగా ఆ విపత్తు మన కళ్లముందే నిలుస్తోంది. దీనిని అర్థం చేసుకోవడం నివారణ చర్యలు తీసుకోవడం ఇప్పుడు తప్పనిసరిగా మారిన ఒక సామాజిక బాధ్యత. ఉష్ణోగ్రతలు ఏటికేడాది వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ, మరణాల సంఖ్య పెరుగుతుండగా, పాలనా వ్యవస్థలు మొక్కుబడి చర్యలకు పరిమితం కావడం ఇక ఏమాత్రపు క్షమార్హం కాదు. పెరిగే ఎండలు ప్రజలకు తాగునీరు, సాగునీటి అవసరాల పైనా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు తీవ్రంగా క్షీణించడం, విద్యుత్ డిమాండ్‌లో ఆకస్మిక పెరుగుదల చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. వీటిని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వం తక్షణం వేసవి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి. ఈ యాక్షన్ ప్లాన్లు కాగితాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయి వరకు అమలయ్యేలా చూడాలి. ముందస్తు హెచ్చరికలు, పనివేళల్లో మార్పులు, తాగునీటిని అందుబాటులో ఉంచడం, గ్రీన్ కవర్ పెంచడం, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు వంటి చర్యలు చిత్తశుద్ధితో అమలు చేస్తే ప్రాణ నష్టం గణనీయంగా తగ్గుతుందన్నది అనేక దేశాల్లో, కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికే నిరూపితమైన సత్యం. ప్రభుత్వం ఈ విషయమై తక్షణం దృష్టి సారించాల్సి ఉంది. ప్రతి సంవత్సరం చోటుచేసుకుంటున్న ఈ వైపరీత్యాన్ని నిరక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడవచ్చు.వర్తమానపు వాస్తవంగా ఆ విపత్తు మన కళ్లముందే నిలుస్తోంది. దీనిని అర్థం చేసుకోవడం నివారణ చర్యలు తీసుకోవడం ఇప్పుడు తప్పనిసరిగా మారిన ఒక సామాజిక బాధ్యత. ఉష్ణోగ్రతలు ఏటికేడాది వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ, మరణాల సంఖ్య పెరుగుతుండగా, పాలనా వ్యవస్థలు మొక్కుబడి చర్యలకు పరిమితం కావడం ఇక ఏమాత్రపు క్షమార్హం కాదు. పెరిగే ఎండలు ప్రజలకు తాగునీరు, సాగునీటి అవసరాల పైనా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు తీవ్రంగా క్షీణించడం, విద్యుత్ డిమాండ్‌లో ఆకస్మిక పెరుగుదల చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. వీటిని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వం తక్షణం వేసవి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి. ఈ యాక్షన్ ప్లాన్లు కాగితాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయి వరకు అమలయ్యేలా చూడాలి. ముందస్తు హెచ్చరికలు, పనివేళల్లో మార్పులు, తాగునీటిని అందుబాటులో ఉంచడం, గ్రీన్ కవర్ పెంచడం, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు వంటి చర్యలు చిత్తశుద్ధితో అమలు చేస్తే ప్రాణ నష్టం గణనీయంగా తగ్గుతుందన్నది అనేక దేశాల్లో, కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికే నిరూపితమైన సత్యం. ప్రభుత్వం ఈ విషయమై తక్షణం దృష్టి సారించాల్సి ఉంది.

# కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతా: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పల్లె వెలుగు

కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతానని రాష్ట్ర నీటిపారుదల. ఆయకట్టు అభివృద్ధి, ఆహారం , పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు . కోదాడ నియోజకవర్గంలో వంద పడకల హాస్పిటల్, జవహర్ నవోదయ గురువారం ఎన్ హెచ్ 167 నుండి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ అప్రోచ్ 2,5 కి.మీ బి టి రోడ్డు 10 కోట్లు ఖర్చుతో చిలుకూరు మండలం సీతారాంపురం గ్రామం నందు ప్రారంభోత్సవం 10 కోట్ల రూపాయల ఖర్చుతో కీతవారిగూడెం, వెల్దండ, మునగాల 4-6 కిలోమీటర్ల రోడ్డును మునగాల మండలం గణపవరం వద్ద ప్రారంభించి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు .కోదాడ నియోజకవర్గంలో వంద పడకల హాస్పిటల్, జవహర్ నవోదయ విద్యాలయం, గవర్నమెంట్ హాస్పిటల్ లో



సిటీ స్కాన్, డయాలసిస్ పరికారాలు ఏర్పాటు చేయడం, ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి ఎంతో అభివృద్ధి చేశానని, రాబోయే రోజులలో కూడా కోదాడ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా వాస్తవంగా ఆ విపత్తు మన కళ్లముందే నిలుస్తోంది. దీనిని అర్థం చేసుకోవడం నివారణ చర్యలు తీసుకోవడం ఇప్పుడు తప్పనిసరిగా మారిన ఒక సామాజిక బాధ్యత. ఉష్ణోగ్రతలు ఏటికేడాది వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ, మరణాల సంఖ్య పెరుగుతుండగా, పాలనా వ్యవస్థలు మొక్కుబడి చర్యలకు పరిమితం కావడం ఇక ఏమాత్రపు క్షమార్హం కాదు. పెరిగే ఎండలు ప్రజలకు తాగునీరు, సాగునీటి అవసరాల పైనా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. గ్రామం నందు ప్రారంభోత్సవం 10 కోట్ల రూపాయల ఖర్చుతో కీతవారిగూడెం, వెల్దండ, మునగాల 4-6 కిలోమీటర్ల రోడ్డును మునగాల మండలం గణపవరం వద్ద ప్రారంభించి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు భూగర్భజలాలు తీవ్రంగా క్షీణించడం, విద్యుత్ తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి ఆర్ అండ్ బి ఇ ఇ సీతారామయ్య, సర్పంచ్ అమరబోయిన మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరువు భత్యం ఉద్యోగుల హక్కు




పల్లె వెలుగు

భారతదేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు పొందే కరువు భత్యం (డి.ఎ) ప్రభుత్వం దయతో ఇచ్చే సాయం కాదు. అది వారి శ్రమకు, సేవలకు, అలాగే జీవన వ్యయాల పెరుగుదలకు అనుగుణంగా కల్పించాల్సిన చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన హక్కు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. వైద్య ఖర్చులు భరించలేనంతగా పెరిగాయి. గృహ, విద్య, రవాణా వ్యయాలు తీవ్రమయ్యాయి. అయితే, ఈ పెరిగిన భారానికి తగిన పరిహారమైన డి.ఎ మాత్రం ఇవ్వలేదు. ఇది సామాజిక న్యాయం, సంక్షేమ పాలన స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. ఇటీవల గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ విషయంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. "కరువు భత్యం ఉద్యోగుల హక్కు. దాన్ని నిరాకరించడం లేదా నిరవధికంగా వాయిదా వేయడం సమంజసం కాదు." అని కోర్టు స్పష్టంగా పేర్కొన్నది. ఈ వ్యాఖ్యానంతో, డి.ఎ ను ఒక దానంగా కాకుండా చట్టబద్ధమైన హక్కుగా పరిగణించాల్సిందేనని న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. ప్రభుత్వాలు ఆర్థిక ఇబ్బందులను చూపుతూ ఉద్యోగుల హక్కులను కాలరాయలేవని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఉద్యోగులతో పోలిస్తే పెన్షనర్ల పరిస్థితి ఇంకా క్లిష్టమైనది. వారికి ఇతర ఆదాయ వనరులు ఉండవు. వయస్సు కారణంగా వైద్య అవసరాలు అధికంగా ఉంటాయి. కుటుంబ సభ్యులపై ఆధారపడే పరిస్థితులు పెరుగుతాయి. అటువంటి స్థితిలో డి.ఎ / డి.ఆర్ (డియర్‌నెస్ రిలీఫ్) నిలిపివేయడం అంటే వారిని ఆర్థికంగా అశక్తులను చేయడమే. పెన్షన్ అనేది దానం కాదు-అది ఉద్యోగ కాలంలో చేసిన సేవలకు ప్రతిఫలం. అందులో భాగమైన డి.ఆర్ ను నిలిపివేయడం మానవ హక్కుల ఉల్లంఘనకు సమానం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపే హక్కు ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు కూడా పౌరులే. అందువల్ల ప్రభుత్వాల బాధ్యత ఏమిటంటే డి.ఎ బకాయిలను పూర్తిగా, వెంటనే చెల్లించాలి. ఆలస్యానికి తగిన వడ్డీతో సహా పరిహారం ఇవ్వాలి. భవిష్యత్తులో డి.ఎ ఫ్రీజ్ వంటి నిర్ణయాలు తీసుకోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలి. అభివృద్ధి పేరుతో, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు, ఆ అభివృద్ధిని మోసుకొచ్చిన ఉద్యోగుల హక్కులను విస్మరించడం ఘోర అన్యాయం. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు సంవత్సరాలుగా నిరంతర ఉద్యమాలు చేస్తున్నాయి. వారి డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి. డి.ఎ బకాయిలను వెంటనే చెల్లించాలి. పి.ఆర్.సి ల అమలులో డి.ఎ ను సముచితంగా విలీనం చేయాలి. పెన్షనర్లకు సమాన న్యాయం కల్పించాలి. ప్రభుత్వాలు ఇకనైనా న్యాయస్థానాల తీర్పులను గౌరవించాలి. ఉద్యోగులు, పెన్షనర్ల విశ్వాసాన్ని నిలబెట్టాలి.

# కేంద్ర ప్రభుత్వ గణాంకాల మాయ

కేంద్ర ప్రభుత్వ గణాంక శాఖ 2023-2024 సంవత్సర ప్రాతిపదికగా నిర్ణయించిన వినియోగదార్ల ధరల సూచీ ప్రకారం 2026 జనవరి నెల ద్రవ్యోల్బణం 2.75 శాతం మాత్రమేనని గురువారం చేసిన ప్రకటన మోసపూరితం. ఇప్పటివరకూ 2011-12 సంవత్సరం ప్రాతిపదికగా, 299 వస్తు సేవలను గణించగా ఇప్పుడు 358 వస్తు సేవల్ని గణిస్తున్నారు. అలాగే 12 నగరాల్లో ఇ- కామర్స్ అంటే ఆన్‌లైన్ మార్కెటింగ్ ధరలను పరిగణనలోకి తీసుకున్నారు. ఇలాంటివి బాగానేవున్నా ఆయా వస్తు సేవలకు సూచీ లెక్కింపులో ఇచ్చే వెయటేజిలో చేసిన మార్పులు దారుణంగా వున్నాయి. ప్రజల జీవన ప్రమాణాల లెక్కింపులో ఆహార వినియోగం కీలకమైనది. ఆహార వస్తువుల ధరవరలకు గతంలో 42.617 గావున్న వెయిటేజిని ఇప్పుడు 36.753 కు తగ్గించడం అమానుషం. 'తిండి కలిగితె కండ గలదోరు- కండగలవాడేను మనిషోరు' అని మహాకవి గురజాడ ప్రబోధించగా నేటి మోడీ సర్కారు ' తిండి ఎందుకోరు' అనే పరిస్థితికి వచ్చింది. బియ్యం, గోధుమలు, వంట నూనెలు, ఉల్లిపాయలు, టమాటా ఇతర కూరగాయలు.. ఇలాంటివాటి ధరవరలనుబట్టి సామాన్యుల జీవనం ఆధారాపడి వుంటుందన్న విషయం అందరికీ తెలిసిందే! కానీ కేంద్ర ప్రభుత్వం వాటి వెయిటేజిని తగ్గించడం ద్వారా తాము పేద, మధ్యతరగతి ప్రజల కోసం కాకుండా ఉన్నత, సంపన్న వర్గాల కోసమే పాలిస్తున్నామని చెప్పకనే చెప్పినట్టే. అలాగే మనిషి కనీసావసరాల్లో కూడు తరువాతిది గుడ్డ. కానీ కేంద్ర ప్రభుత్వం బట్టలు, చెప్పులకు కూడా గతంలోని 6.527 వెయిటేజి 3.383 కి తగ్గించింది. ఇప్పుడు వారు వీరని కాకుండా అందరూ చదువు'కొన' లేకపోతున్నామనే ఆవేదన పడుతున్నారు. అలాంటప్పుడు చదువుల ఖర్చు వెయిటేజిని 3.513 నుండి 3.333 కి తగ్గించడం అన్యాయం. ఇటువంటి కీలక అవసరాలకు వెయిటేజి తగ్గించిన సర్కారు పాన్, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాల వెయిటేజిని 2.38 నుండి 2.989 కి పెంచడాన్ని ఏమనుకోవాలి? కాబట్టి సర్కారువారి ప్రాధాన్యతా క్రమం ఏమిటో సుస్పష్టం. గత ఏడాది జనవరి ద్రవ్యోల్బణం 4.26 శాతం కాగా కొత్త ప్రాతిపదికలనుబట్టి ఇప్పుడది 2.75 అని చెబుతున్నారు. అదే 2011-12 ప్రాతిపదిక అయితే మాత్రం ద్రవ్యోల్బణం పెరిగింది. కానీ ప్రభుత్వం అధికారికంగా మార్చిన సూచీని బట్టి ప్రకటిస్తుంది కనుక ద్రవ్యోల్బణం తగ్గినట్టే లోకాన్ని నమ్మిస్తోంది. ఈ మాయాజాలాన్ని ప్రజలు అర్థం చేసుకోలేరని, ద్రవ్యోల్బణం తగ్గిపోతోందని అందరినీ భ్రమ పెట్టడానికి సర్కారు చేస్తున్న యత్నాలివి. ప్రభుత్వోద్యోగులకు, పెన్షనర్లకు చెల్లించే జీత భత్యాలు, డిఎ, డిఆర్ లెక్కింపునకు తాజా సూచీనే ప్రాతిపదికగా ఉంటుంది. పారిశ్రామిక కార్మికుల కనీస వేతనాలు, వేరియబుల్ డిఎ వంటి వాటికీ ఇదే ప్రాతిపదిక. సాధారణంగా ఊదరగొట్టే అభివృద్ధి గణాంకాలకూ ఇదే కొలబద్ద! కాబట్టి వాస్తవ పరిస్థితి కాకుండా ప్రభుత్వం కోరుకున్న ఇప్పుడు వారు వీరని కాకుండా అందరూ చదువు'కొన' లేకపోతున్నామనే ఆవేదన పడుతున్నారు. రీతిలో గణాంకాలు వెల్లడి కావడమే కాకుండా శ్రమ జీవులకు తీరని నష్టం జరుగుతుంది.

# ఇళ్ల కూల్చివేతలపై ఈటల ఆగ్రహం

**మూసీ ప్రక్షాళన పేరిట సామాన్యులపై జులుం ఆరోపణ**

**గాంధీ పార్కు నిర్మాణంపై ప్రశ్నలు**

**రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 26**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ బడుగు జీవులపై ఒత్తిడి తీసుకొస్తోందని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఆరోపించారు. మధుపార్క్ వంటి అపార్ట్‌మెంట్లలో నివసించే వారి ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఉన్న నివాసాన్ని కూడా తొలగించడం దారుణమని వ్యాఖ్యానించారు. ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు తక్షణ ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి గాంధీ పార్కు నిర్మాణం చేపట్టడం విడ్డూరమని అన్నారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా సామాన్యులపై మాత్రమే కఠినంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వద్ద భూముల అన్యాక్రాంతంపై కూడా స్పందించాలన్నారు. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఈటల డిమాండ్ చేశారు. పేదల ఇళ్లను కూల్చి అభివృద్ధి పేరుతో చర్యలు తీసుకోవడం సరికాదని హెచ్చరించారు. బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# నాగసమందర్ వద్ద హై లెవల్ బ్రిడ్జికి రూ.27.50 కోట్లు మంజూరు

**ధారూర్‌కోట్‌పల్లి మార్గంలో కీలక అనుసంధానం**

**వికారాబాద్ ప్రజలకు రవాణా సౌలభ్యం**

**శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కృషి**



**వికారాబాద్, ఫిబ్రవరి 26**

వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్ నుంచి కోట్‌పల్లి వెళ్లే మార్గంలోని నాగసమందర్ వద్ద కోట్‌పల్లి వాగుపై నూతన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.27.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కృషితో ఈ నిధులు ఆమోదించబడినట్లు తెలిపారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో వాగు ఉప్పొంగినా రాకపోకలకు అంతరాయం ఉండదని అధికారులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సురక్షిత, సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి రానుంది. విద్యార్థులు, రైతులు, వ్యాపారులకు ఈ వంతెన ఎంతో ఉపయోగపడనుంది. నాగసమందర్ ప్రాంతంలో వాగు కారణంగా తరచుగా రవాణా సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ అనుసంధానం బలోపేతం అవుతుందని భావిస్తున్నారు. అధికారులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సురక్షిత, సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి రానుంది. విద్యార్థులు, రైతులు, వ్యాపారులకు ఈ వంతెన ఎంతో ఉపయోగపడనుంది. నాగసమందర్ ప్రాంతంలో వాగు కారణంగా తరచుగా రవాణా సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.రైతులు, వ్యాపారులకు ఈ వంతెన ఎంతో ఉపయోగపడనుంది. నాగసమందర్ ప్రాంతంలో వాగు కారణంగా తరచుగా రవాణా సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని ప్రజలు కోరుతున్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

# ప్రజాస్వామ్యంలో సమాచార హక్కుకు 'సంకెళ్లు'

**పల్లె వెలుగు**

పాలకుడు సేవకుడు మాత్రమే, యజమాని ప్రజలే. యజమానికి తన సేవకుడు ఏం చేస్తున్నాడో, ప్రజాధనాన్ని ఎలా ఖర్చు చేస్తున్నాడో తెలుసుకునే పూర్తి హక్కు ఉంటుంది. ఈ ప్రాథమిక సూత్రం ఆధారంగానే 2005లో 'సమాచార హక్కు చట్టం' రూపుదిద్దుకున్నది. ప్రజాస్వామ్యంలో పాలకుడు సేవకుడు మాత్రమే, యజమాని ప్రజలే. యజమానికి తన సేవకుడు ఏం చేస్తున్నాడో, ప్రజాధనాన్ని ఎలా ఖర్చు చేస్తున్నాడో తెలుసుకునే పూర్తి హక్కు ఉంటుంది. ఈ ప్రాథమిక సూత్రం ఆధారంగానే 2005లో 'సమాచార హక్కు చట్టం' రూపుదిద్దుకున్నది. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెచ్చిన ఈ చట్టం.. నేడు తెలంగాణలో అదే పార్టీ అధికారంలో ఉన్నా 'అపహాస్యం' పాలవడం అత్యంత విచారకరం. ప్రజాపాలన అంటూ ఊదరగొట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, ఆచరణలో పారదర్శకతను కాలరాస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీఐ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించే విధంగా పోర్టల్‌ను రూపొందించింది. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ఆ పోర్టల్‌లో వివిధ విభాగాల్ని అనుసంధానించటానికి చొరవ చూపించట్లేదు. ఇప్పటివరకు కేవలం 17 విభాగాలు మాత్రమే ఆర్టీఐ సేవలను అందిస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 12 వేల విభాగాలు ఉండగా కేవలం 3,323 మాత్రమే ఆ పోర్టల్‌లో రిజిష్టర్ అయ్యాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు సంబంధించిన జీహెచ్ఎంసీ, ఇతర తహసీల్దార్లు ఆ పోర్టల్‌లో అనుసంధానం కాలేదు. దానివల్ల హైదరాబాద్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా అడగటానికి ఆన్‌లైన్‌లో సాధ్యం కావట్లేదు. ఎంతో కీలకమైన హైదరాబాద్ పరిస్థితే ఇలా ఉంటే ఇక జిల్లాల్లోని విభాగాలు, మండల, గ్రామ స్థాయిల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ దరఖాస్తులు తీసుకునేవాళ్లు లేరు, ఒక వేళ తీసుకున్నా సమాచారం ఇచ్చేందుకు అధికారులు సుముఖంగా లేరు. కొన్నిసార్లు అరకొర సమాచారం పంపించి ఆర్టీఐ దరఖాస్తుదారులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. దీనంతటికీ కారణం సాంకేతిక లోపమని అధికారులు చెప్తున్నప్పటికీ ఇదీ కేవలం పారదర్శకతను తొలగించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర మాత్రమే. జవాబుదారీతనంతో ప్రభుత్వం మెలగాలని కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని తీసుకువస్తే.. ఆ చట్టాన్ని తీసుకువచ్చిన పార్టీనే ఆ హక్కుల్ని కాలరాస్తున్నది. ప్రతిపక్ష పార్టీలపై కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిస్తున్న కాంగ్రెస్ పాలకులు.. ఆ సమాచారాన్ని అడిగితే ఇవ్వకుండా తొక్కిపెడుతున్నారు. తెలంగాణలోని కేవలం 2 జిల్లాల పోలీస్ స్టేషన్లు మాత్రమే ఆన్‌లైన్‌లో ఆర్టీఐ దరఖాసులను స్వీకరిస్తున్నాయి. హైదరాబాద్ సహా మిగతా జిల్లాల్లో ఏదైనా సమాచారం అడగాలంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిందే. ఇక్కడే దరఖాస్తుదారులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేసేలా కుట్ర పన్నుతున్నది. ఇక రాష్ట్ర పాలనకు ఆయువుపట్టు అయిన సచివాలయంలో అసలు సమాచార హక్కు చట్టం ఉనికి లేనేలేదు. కేవలం బీసీ సంక్షేమ శాఖ మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను అనుమతిస్తున్నది. మిగతా విభాగాలేవీ ఆన్‌లైన్‌లో కనిపించట్లేదు. ఇక శాసనసభ కార్యాలయం సైతం ఈ పోర్టల్‌లో దరఖాస్తులు తీసుకోవట్లేదు. ముఖ్యమంత్రి కార్యాలయం స్థాయిలోనే పారదర్శకత లేకుండా అన్నీ తొక్కి పెడితే కింది స్థాయిలోని అధికారులు కూడా అదే ధోరణిని అందిపుచ్చుకుంటున్నారు. ఫైళ్లను తిప్పటం, సమాచారాన్ని ఇవ్వకుండా తప్పించుకోవటం రొటీన్ అయిపోయింది. సచివాలయం నుంచి మొదలు పెట్టి గ్రామ పంచాయతీ వరకూ ఎవరైనా సమాచారం అడిగితే.. వాళ్లని శత్రువులుగా చూస్తున్నారు. వాళ్లను తిప్పించుకొని, వేధించి చివరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో అన్ని విభాగాలు లేకపోవటం వల్ల ప్రజలు సైతం ఆ పోర్టల్‌ను ఉపయోగించుకోవట్లేదు. గత ప్రభుత్వం పోర్టల్‌ను తీసుకువస్తే ఈ ప్రభుత్వం మాత్రం సాంకేతిక సమస్యలను చూపించి ఎప్పటికప్పుడు ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఇప్పటివరకు పోర్టల్‌లో 20 వేల మంది మాత్రమే దరఖాస్తులు అందించారు. ఇక హైదరాబాద్ నగరంలో సామాన్యుడి బతుకును ఛిద్రం చేస్తున్న హైడ్రా గురించి సమాచారం అడిగితే ఇవ్వటానికి సిద్ధంగా లేరు. కొన్నిసార్లు సమాచారం సాగునీటి శాఖదని, జీహెచ్ఎంసీది అని సమాచారమిచ్చి తప్పించుకుంటున్నది హైడ్రా. చాలామంది అధికారులకు ఆర్టీఐ చట్టం మీద అవగాహన లేదు. వాళ్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచాల్సిన అవసరమున్నది. రాష్ట్రంలోని అన్ని కార్యాలయాల్లో సుమారు 98 శాతం సమాచార హక్కు చట్టం దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రేవంత్ ప్రభుత్వం సమాచారం ఇవ్వటానికి ఇంతలా ఎందుకు భయపడుతున్నది. ఇలా సమాచారాన్ని తొక్కిపెట్టడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ఇక రాష్ట్ర పాలనకు ఆయువుపట్టు అయిన సచివాలయంలో అసలు సమాచార హక్కు చట్టం ఉనికి లేనేలేదు. కేవలం బీసీ సంక్షేమ శాఖ మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను అనుమతిస్తున్నది. మిగతా విభాగాలేవీ ఆన్‌లైన్‌లో కనిపించట్లేదు. ఇక శాసనసభ కార్యాలయం సైతం ఈ పోర్టల్‌లో




దరఖాస్తులు తీసుకోవట్లేదు. ముఖ్యమంత్రి కార్యాలయం స్థాయిలోనే పారదర్శకత లేకుండా అన్నీ తొక్కి పెడితే కింది స్థాయిలోని అధికారులు కూడా అదే ధోరణిని అందిపుచ్చుకుంటున్నారు. ఫైళ్లను తిప్పటం, సమాచారాన్ని ఇవ్వకుండా తప్పించుకోవటం రొటీన్ అయిపోయింది. సచివాలయం నుంచి మొదలు పెట్టి గ్రామ పంచాయతీ వరకూ ఎవరైనా సమాచారం అడిగితే.. వాళ్లని శత్రువులుగా చూస్తున్నారు. వాళ్లను తిప్పించుకొని, వేధించి చివరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో అన్ని విభాగాలు లేకపోవటం వల్ల ప్రజలు సైతం ఆ పోర్టల్‌ను ఉపయోగించుకోవట్లేదు. గత ప్రభుత్వం పోర్టల్‌ను తీసుకువస్తే ఈ ప్రభుత్వం మాత్రం సాంకేతిక సమస్యలను చూపించి ఎప్పటికప్పుడు ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఇప్పటివరకు పోర్టల్‌లో 20 వేల మంది మాత్రమే దరఖాస్తులు అందించారు. ఇక హైదరాబాద్ నగరంలో సామాన్యుడి బతుకును ఛిద్రం చేస్తున్న హైడ్రా గురించి సమాచారం అడిగితే ఇవ్వటానికి సిద్ధంగా లేరు. కొన్నిసార్లు సమాచారం సాగునీటి శాఖదని, జీహెచ్ఎంసీది అని సమాచారమిచ్చి తప్పించుకుంటున్నది హైడ్రా. చాలామంది అధికారులకు ఆర్టీఐ చట్టం మీద అవగాహన లేదు. వాళ్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచాల్సిన అవసరమున్నది. రాష్ట్రంలోని అన్ని కార్యాలయాల్లో సుమారు 98 శాతం సమాచార హక్కు చట్టం దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సమాచార కమిషన్ దగ్గర సుమారు 15 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఈ ఏడాది నివేదికలో స్పష్టం చేసింది. ఇవి ప్రతి ఏడాదీ పెరుగుతున్నాయే తప్ప తగ్గట్లేదు. చాలా అప్పీళ్ల విషయంలో కమిషన్ ఉదాసీనతతో వ్యవహరిస్తున్నది. కేవలం అధికారులు చెప్పిన వాదననే పరిగణనలోకి తీసుకొని అప్పీళ్లను కొట్టి వేస్తున్నది. సమాచారం ప్రజల హక్కు, దానిని కాదనే అధికారం ఎవరికీ లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టంపై అధికారులకు అవగాహన కల్పించి, రాష్ట్రంలోని అన్ని విభాగాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అనుసంధానించాలి.

# కురుగుతున్న కాలం.. పత్తాలేని ఉద్యోగాలు

**రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిరుద్యోగుల ఆగ్రహం**

**నిజామాబాద్, ఫిబ్రవరి 25 పల్లె వెలుగు**

నిరుద్యోగుల ఆశలను కాంగ్రెస్ సర్కార్ తుంచేస్తోంది. నేడు, రేపు అంటూ 27 నెలలుగా మాయ మాటలు చెబుతూ వస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క నోటిఫికేషన్ జారీ కాలేదు. గత ప్రభుత్వంలో వెలువడిన ఉద్యోగ నియామక ప్రక్రియనే కొనసాగించి చేతులు దులుపుకున్నది. తూతూ మంత్రంగా వివిధ కార్పొరేషన్‌లలో ఒకట్రెండు నోటిఫికేషన్లు ఇచ్చినప్పటికీ వాటికి అతీగతీ లేకుండా పోయింది. కాంగ్రెస్ హయాంలో కేసీఆర్ జారీ చేసిన నోటిఫికేషన్లకు ఫలితాలు అందించి తమ ఘనతగానే డాంభికాలు చెప్పుకుంటోంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతో పాటుగా సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సైతం 70వేల ఉద్యోగాలిచ్చామంటూ ప్రచారం చేసుకుంటూ నిరుద్యోగ యువతను గందరగోళంలో నెట్టి వేస్తున్నాడు. అధికారంలోకి వస్తే టీజీపీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ఇచ్చింది. తెలంగాణ అంతటా ఎన్నికల ప్రచారంలో యూత్‌ను ఆకట్టుకునేందుకు లేనిపోని అవాస్తవాలు రంగరించి చెప్పింది. సీన్ కట్ చేస్తే అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ అతీగతీ లేదు. ప్రశ్నిస్తే దాడులు, పోలీస్ కేసులతో పాటుగా నిరుద్యోగులను జైళ్లకు పంపుతూ పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తోంది. కాంగ్రెస్ పాలనలోని వైఫల్యాలపై యువత తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. మాటలకే పరిమితం..కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత మరో ఆర్థిక సంవత్సరం కాల గర్భంలో కలువనుంది. 2025-26లో నిరుద్యోగ భర్తీ లేకుండానే ముగింపునకు చేరింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం జాబ్ క్యాలెండర్ అనుసరించి 13 నుంచి 20 నోటిఫికేషన్లు విడుదల చేయాల్సి ఉంది. కానీ ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ జారీ కాలేదు. నియామకాలు లేకపోవడం వల్ల పరోక్షంగా ప్రభుత్వ ఉద్యోగులకు నష్టం జరుగుతోంది. వారికి రావాల్సిన ప్రమోషన్లు ఆగి పోతున్నాయి. నిరుద్యోగ భృతి విధానాన్ని రూపొందించడంలోనూ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోవడం లేదు. ప్రతి నిరుద్యోగ యువకుడికి నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతిని అందిస్తామని హామీ ఇచ్చింది. ఏడు జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్చేంజీలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. స్కిల్ సెంటర్ల ఏర్పాటు పత్తా లేదు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ధ్యేయం ఆచరణకు దూరంగా ఉండిపోయింది. విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు, రూ.10లక్షల వరకు వడ్డీ లేని రుణాల భరోసా వంటి హామీలు నీటిపై రాతల్లాగా మారాయి. ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ఉచిత వైఫై, యూనివర్సిటీల రీసెర్చ్ స్కాలర్స్‌కు నెలకు రూ.10వేల ఫెలోషిప్ వంటి హామీల అమలుపై నీలినీడ అలుముకుంది. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు పొందడంలో ఆలస్యం, క్యాడర్ స్ట్రెంత్ విభజనపై స్పష్టత లేకపోవడం, విభాగాల పునర్వ్యవస్థీకరణ జరగకపోవడం వంటి కారణాలతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. రగులుతోన్న యువత.. ఒకే సంవత్సరం 2లక్షలు ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీ ప్రసంగాలకే పరిమితమైంది. సీన్ కట్ చేస్తే అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ అతీగతీ లేదు. ప్రశ్నిస్తే దాడులు, పోలీస్ కేసులతో పాటుగా నిరుద్యోగులను జైళ్లకు పంపుతూ పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తోంది. ఉద్యోగాల భర్తీపై స్పష్టత లేక పోవడమే కాకుం డా వివిధ శాఖల్లో ఇప్పటికే ఖాళీగా ఉన్న వేలాది పోస్టుల కూ నియామక ప్రక్రియ మొదలవ్వలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 2024 చివ రి నాటికి 9వేల మంది ఉద్యోగ విరమణ



పొందగా 2025 ఆర్థిక సంవత్సరం చివరికి మరో 9వేల మంది రిటైర్డ్ అయ్యారు. 2026 ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి మరో 10వేల మంది రిటైర్డ్ అవుతున్నారు. వేలల్లో ఖాళీలు ఏర్పడినప్పటికీ కొత్తగా ఒక్క జాబ్ నోటిఫికేషన్ జారీ చేయడం లేదు. ప్రతి ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల ఖాళీలతో కూడిన జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సెప్టెంబర్ 17 నాటికి నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించినప్పటికీ గాలి మాటలే అయ్యాయి. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు పొందడంలో ఆలస్యం, క్యాడర్ స్ట్రెంత్ విభజనపై స్పష్టత లేకపోవడం, విభాగాల పునర్వ్యస్థీకరణ జరగకపోవడం వంటి కారణాలతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఈ వర్గాలకు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేయకుండా పక్కన పడేసింది. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు పొందడంలో ఆలస్యం, క్యాడర్ స్ట్రెంత్ విభజనపై స్పష్టత లేకపోవడం, విభాగాల పునర్వ్యవస్థీకరణ జరగకపోవడం వంటి కారణాలతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. రగులుతోన్న యువత. కాంగ్రెస్ పార్టీ చేసిన ధోకాపై నిరుద్యోగ యువతీ, యువకులు రగిలి పోతున్నారు. మాటిచ్చి నిలువునా మోసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వర్సిటీలపై ట్రంప్ దాడి ఎందుకు

(పల్లె వెలుగు దినపత్రిక):

ఆరోగ్య ఉత్పత్తులు. విద్యాశాఖను క్రమంగా తగ్గించి వేస్తానని ప్రకటించిన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విశ్వవిద్యాలయాల మీద దాడికి దిగాడు. హార్వర్డ్, కొలంబియాతో సహా ఏడు ప్రఖ్యాత సంస్థలకు వందల కోట్ల డాలర్ల మేర నిధుల కోతను ప్రకటించాడు. ఇంకా అనేక విద్యా కేంద్రాల జాబితాను రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ సంస్థలు వేలాది మంది సిబ్బందిని తొలగిస్తున్నాయి. ఈ చర్యను ప్రతిఘటిస్తామని హార్వర్డ్‌తో సహా అనేక సంస్థలు స్పష్టం చేశాయి. ప్రపంచ పోటీతత్వంలో అమెరికాకు ఎదురులేకుండా చేయటంలో సోపానాలు, ఉత్ప్రేరకాలుగా ఉన్న విద్యాసంస్థల మీద వేటు అంటే తాను కూర్చున్న చెట్టుకొమ్మనే నరికే మూర్ఖత్వం తప్ప మరొకటి కాదు. అనేక విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనలు, వాటి ఫలితాలను ఆలంబనగా చేసుకొని బోస్టన్, ఆస్టిన్, సిలికాన్ వాలీ వంటి అనేక ప్రాంతాలు కొన్ని పరిశ్రమలు,సేవారంగాల్లో ఉపాధికి మారు పేరుగా నిలిచాయన్నది జగమెరిగిన సత్యం. అయితే ఆ ఫలితాలను కార్పొరేట్ సంస్థలే ఎక్కువగా సొమ్ము చేసుకున్నాయన్నది వేరే అంశం. పరిశోధనా రంగ అభివృద్ధికి అమెరికాలో కొన్ని ప్రయివేటు సంస్థలుగా పెద్ద మొత్తంలో వెచ్చిస్తున్నప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నది. ఇప్పుడు ట్రంప్ వాటికి ఎసరు పెట్టాడు.అమెరికాను మరోసారి గొప్పదానిగా మారుస్తానని చెబుతున్న ట్రంప్‌కు మేథావుల నవకల్పనలు లేకుండా అది జరిగేది కాదన్న కనీస జ్ఞానం లేదు. వినాశనానికి కారణమైన అణుబాంబు, ఇతర మారణా యుధాలతో పాటు, మానవ కల్యాణానికి రూపకల్పన చేసిన వైద్య పరికరాలు, ఔషధాలు, బయోటెక్నాలజి వంటి ఇతర వాటిని రూపొందించింది కూడా పరిశోధకులే. మేథోశక్తి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే శక్తులను బట్టి అది దేనికి ఉపయోగపడుతుందన్నది చూడాలి. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో శాస్త్రవేత్తలను మారణాయుధాల తయారీకి అమెరికా పాలకవర్గం పెద్ద ఎత్తున సమీకరించింది. తర్వాత సోవియట్ ప్రయోగించిన స్ఫుత్నిక్‌ను చూసిన తర్వాత పోటీగా పెద్ద ఎత్తున పరిశోధనకు నిధులు కేటాయిం చింది.



ఇప్పుడు సాంకేతిక రంగంలో చైనా విసురుతున్న సవాలు గురించి ఒక వైపు ఆందోళన వెల్లడిస్తూనే పరిశోధనలను నిరుత్సాహపరిచే పిచ్చిపనిలా కనిపిస్తున్నప్పటికీ ట్రంప్ విద్యా రంగంపై ఎందుకు చేస్తున్నాడన్నది ఆసక్తి కలిగించే అంశం. గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు వ్యతిరేకంగా ఇటీవలి కాలంలో అనేక విశ్వవిద్యాలయాల విద్యార్థులు,బోధనా సిబ్బంది, పరిశోధకులు గళమెత్తారు. వాటికి నాయకత్వం వహించిన వారిలో విదేశాల నుంచి వచ్చి గ్రీన్ కార్డు పొందిన వారు కూడా ఉన్నారు. అలాంటి వారి మీద 1950దశకం నాటి కమ్యూనిస్టు వ్యతిరేక చట్టాల్లోని సెక్షన్ల కింద అరెస్టులు, దేశబహిష్కరణకు ట్రంప్ పూనుకున్నాడు. బాధితులుగా ఉన్న పాలస్తీనియన్లకు మద్దతు ప్రకటించటం అంటే యూదులను, అమెరికా విదేశాంగ విధానాన్ని వ్యతిరేకించటంగా చిత్రిస్తున్నాడు. విదేశాల నుంచి వచ్చి చదువుకొనే వారు అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనకూడదన్నాడు. ఇప్పుడు స్వదేశీయులు మీద కూడా దాడిని ఎక్కుపెట్టాడు.ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు ఉండి ఆర్థికంగా పెద్ద ఉత్పాదక కేంద్రాలుగా ఉన్న 44 కౌంటీలలో(మన జిల్లాల వంటివి) 40 చోట్ల ట్రంప్ మీద పోటీ చేసిన కమలాహారిస్‌కు మెజారిటీ వచ్చింది. దేశం మొత్తం మీద వచ్చిన ఓట్లలో 40శాతం వచ్చాయి, అదే ట్రంప్‌కు ఐదు చోట్ల మెజారిటీ రాగా ఓట్లు వచ్చింది కేవలం ఐదుశాతమే. ప్రతి చోటా ఒక ప్రఖ్యాత విశ్వవిద్యాలయం లేదా పరిశోధనా సంస్థ ఉంది.ట్రంప్‌కు ఆగ్రహం కలగటానికి ఇది కూడా ఒక ప్రధాన కారణంగా చెబుతున్నారు. తనకు ఓటు వేయనందుకు తీర్చుకొనే కక్ష యావత్ దేశానికి నష్టమని గ్రహించటం లేదు. అమెరికాలో 3,100 జిల్లాలు ఉండగా వాటిలో వంద చోట్ల అత్యధిక ఆర్థిక ఉత్పత్తి జరుగుతోంది.ముందే చెప్పినట్లు ఏదో ఒక ప్రధాన విద్యాకేంద్రం ఉన్న 44 జిల్లాలు దేశంలో 1.5శాతమే అయినప్పటికీ జాతీయ ఉత్పత్తిలో 35శాతం అందిస్తున్నాయి. అమెరికాలో డెమో క్రాట్లు, రిపబ్లికన్లు ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ ప్రఖ్యాత విద్యాసంస్థలు అనేక ఉద్యమాలకు పుట్టినిళ్లుగా మారు తున్నాయి.పాలకుల విధానాలను ఎండగట్టే మేథో కేంద్రాలుగా ఉన్నాయి.మన ఢిల్లీ జెఎన్‌యు వామపక్ష భావజాలం కేంద్రంగా ఉన్నట్లుగానే అమెరికాలో ప్రతి ఉన్నత విద్యాసంస్థలో అలాంటి వాతావారణమే ఉంటోందని, చైనా మద్దతు పొందుతు న్నారంటూ నిత్యం మితవాద శక్తులు దాడి చేస్తుంటాయి. వాటికి పెద్దన్నగా ఉన్న ట్రంప్ అలాంటి విద్యా కేం ద్రాలను దెబ్బతీయటం వెనుక తీర్చుకొనే కక్ష యావత్ దేశానికి నష్టమని గ్రహించటం లేదు. అమెరికాలో 3,100 జిల్లాలు ఉండగా వాటిలో వంద చోట్ల అత్యధిక ఆర్థిక ఉత్పత్తి జరుగుతోంది.ముందే చెప్పినట్లు ఏదో ఒక ప్రధాన విద్యాకేంద్రం ఉన్న 44 జిల్లాలు దేశంలో 1.5శాతమే అయినప్పటికీ జాతీయ ఉత్పత్తిలో 35శాతం అందిస్తున్నాయి. అమెరికాలో డెమో క్రాట్లు, రిపబ్లికన్లు ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ ప్రఖ్యాత విద్యాసంస్థలు అనేక ఉద్యమాలకు పుట్టినిళ్లుగా మారు తున్నాయి.పాలకుల విధానాలను ఎండగట్టే మేథో కేంద్రాలుగా ఉన్నాయి.మన ఢిల్లీ జెఎన్‌యు వామపక్ష భావజాలం కేంద్రంగా ఉన్నట్లుగానే అమెరికాలో ప్రతి ఉన్నత విద్యాసంస్థలో అలాంటి వాతావారణమే ఉంటోందని, చైనా మద్దతు పొందుతు న్నారంటూ నిత్యం మితవాద శక్తులు దాడి చేస్తుంటాయి. వాటికి పెద్దన్నగా ఉన్న ట్రంప్ అలాంటి విద్యా కేం ద్రాలను దెబ్బతీయటం వెనుక భావజాల కోణం కూడా ఉంది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని తెలిసినప్పటికీ ఇలాంటి బాపతు పుడుతూ, ఇప్పుడు స్వదేశీయులు మీద కూడా దాడిని ఎక్కుపెట్టాడు.ప్రఖ్యాత గిడుతూనే ఉంటారు. భావజాల కోణం కూడా ఉంది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని తెలిసినప్పటికీ ఇలాంటి బాపతు పుడుతూ, గిడుతూనే ఉంటారు.

# సామాజిక ప్రగతికి, భవిష్యత్తు బలహీనం

(పల్లె వెలుగు దినపత్రిక):

దేశ ప్రజల ఆర్థిక సామాజిక ప్రగతికి, ఒక జాతి అన్ని కోణాల్లోనూ అభివృద్ధి చెందడానికి విద్యతో పాటు వైద్య ఆరోగ్యరంగం కూడా ముఖ్యమని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కానీ, మన దేశంలో ఈ అంశాలే అత్యంత నిర్లక్ష్యానికి గురవుతుండటం బాధాకరం. మన మానవ వనరుల పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో చెప్పడానికి ఇటీవల జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) వెల్లడించిన గణాంకాలే నిదర్శనం. ఐదేండ్లలోపు చిన్నారుల్లో 67 శాతం, 15 నుంచి 49 సంవత్సరాల మహిళల్లో 57 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని వెల్లడించింది. ఈ లెక్కలు పదేండ్లపైన నిరాటంకంగా పాలిస్తున్న కేంద్రపాలకులకు చెంపపెట్టు లాంటిది. అయినా మన దేశాధినేతలు దేశం ప్రపంచ ఆర్థిక పటంలో వేగంగా ఎదుగుతోందని, ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పుకోవడం మాత్రం సిగ్గుచేటు. పిల్లల్ని కనే వయసున్న మహిళల్లో రక్తహీనత గత పదేండ్లలో నాలుగు శాతం పెరిగిందని సర్వేలో వెల్లడైంది. తల్లి ఆరోగ్యం బలహీనమైతే కుటుంబ ఆరోగ్యం దెబ్బతింటుంది; గర్భిణీల్లో రక్తహీనత ఉంటే తక్కువ బరువుతో పుట్టే శిశువులు, శిశుమరణాలు పెరుగుతాయి. ఈ పరిస్థితి తరతరాలుగా కొనసాగుతూనే ఉంది. పేదరికం వల్ల సరైన పోషకాహారం లేకపోవడమూ సమస్య ను మరింత పెంచుతున్నాయి. చిన్నారి జీవితం లోనూ తొలి ఐదేండ్లు శారీరక, మానసిక, మేధో అభివృద్ధికి అత్యంత కీలక దశ. ఈ సమయంలో ఏదీ తగ్గినా తరచూ అనారోగ్యానికి గురవుతారు. దీని ప్రభావం పాఠశాల విద్య నుంచి భవిష్య త్తు ఉపాధి అవకాశాల దాకా ఉంటుంది. ఈ సమస్యను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తాము అధికారంలోకి రాగానే అందరికీ తిండి, ఆరోగ్యం, వైద్యం, వైద్యం, కనీస మౌలిక సదుపాయాలు అందిస్తామని చెప్పినప్పటికీ, అదే బాటలో బీజేపీ కూడా నిర్లక్ష్యం చేస్తోందని గణాంకాలను బట్టే అర్థమవుతోంది. పదేండ్లు దాటినా ఇప్పటికీ రక్తహీనతతో బాధపడేవారు, చనిపోయే వారి సంఖ్య పెరుగుతోంది తప్ప తగ్గడంలేదు. 2019లో ఎనీమియా ముక్త్ భారత్ (ఎఎంబి) పేరిట ఓ కార్యక్రమాన్ని చేపట్టినాడ ఉపయోగం లేకపోగా, అమలే సరిగా లేదు. ప్రజా ఆరోగ్య వ్యవస్థపై పెట్టుబడులు తగినంతగా లేకుండా మాతా శిశు వులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని ఎన్ని ప్రకటనలు చేస్తే లాభం? ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం, పప్పులు, నూనెలు, ప్రోటీన్ వనరులు అందుబాటులో ఉంచడం, అంగన్‌వాడీ సేవలను విస్తరించడం, ఆశా కార్యకర్తలను పెంచడం ప్రధానం. ఇంకా చెప్పాలంటే ఆరోగ్య రంగంపై ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా పెంచడం వంటి నిర్మాణాత్మక చర్యలు చాలా అవసరం. ఇవి చేయకుండా రక్తహీనత ఎలా తగ్గుతుంది? పన్నెండేండ్లుగా అధికారంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో కార్పొరేట్ కేంద్రీకృత ఆర్థిక విధానాలు వేగవంతమయ్యాయి; భారీ మౌలికవసతుల ప్రాజెక్టులు, కార్పొరేట్ పన్ను రాయితీలు, ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ జరుగుతోంది. కార్పొరేట్లకు ఉపయోగపడే విధానాలు తప్ప పేదలకు ప్రయోజనం చేకూర్చే సంక్షేమ పథకాలను పటిష్టం చేయడం లేదు. ప్రజల పోషకాహార భద్రత, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పూర్తిగా వదిలేసింది. ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల సరఫరా నిరంతరాయంగా లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో పర్యవేక్షణ బలహీనంగా ఉండటం, అంగన్‌వాడీ వ్యవస్థకు బడ్జెట్‌లో నిధులు తగ్గించడం వంటివి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం, మధ్యాహ్న భోజనం పథకాన్ని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించడం వంటి అంశాలు మాతాశిశువుల్లో రక్తహీనతకు కారణమవుతున్నాయి. రక్తహీనతను తగ్గించడం అనేది కేవలం ఆరోగ్య సూచిక మెరుగుదల కాదు, అది దేశ మానవ మూలధనాన్ని బలోపేతం చేసే పెట్టుబడి. ఆర్థికంగా శక్తివంతమైన దేశం కావాలంటే ఆరోగ్యంగా, పోషకాహారంతో నిండిన భారత్ కావాలి. గణాంకాలు హెచ్చరికగా మారిన ఈ దశలో ప్రభుత్వం, సమాజం, కుటుంబాలు కలిసికట్టుగా కదలకపోతే అభివృద్ధి అంకెల్లో మాత్రమే కనిపిస్తుంది గానీ ప్రజల జీవితాల్లో ప్రతిఫలించదు. బియ్యం, గోధుమల పంపిణీతో మాత్రమే సమస్య పరిష్కారం కాదు, పప్పులు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషకాలను ప్రభుత్వాలు అందుబాటులో ఉంచాలి. ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, గౌరవప్రద అంగన్‌వాడీ సేవలను విస్తరించడం, ఆశా కార్యకర్తలను పెంచడం ప్రధానం. ఇంకా చెప్పాలంటే ఆరోగ్య రంగంపై ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా పెంచడం వంటి నిర్మాణాత్మక చర్యలు చాలా అవసరం. ఇవి చేయకుండా రక్తహీనత ఎలా తగ్గుతుంది? పన్నెండేండ్లుగా అధికారంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో కార్పొరేట్ కేంద్రీకృత ఆర్థిక విధానాలు వేగవంతమయ్యాయి; భారీ మౌలికవసతుల ప్రాజెక్టులు, కార్పొరేట్ పన్ను రాయితీలు, ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ జరుగుతోంది. కార్పొరేట్లకు ఉపయోగపడే విధానాలు తప్ప పేదలకు ప్రయోజనం చేకూర్చే సంక్షేమ పథకాలను పటిష్టం చేయడం లేదు. ప్రజల పోషకాహార భద్రత, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పూర్తిగా వదిలేసింది. ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల సరఫరా నిరంతరాయంగా లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో పర్యవేక్షణ బలహీనంగా ఉండటం, అంగన్‌వాడీ వ్యవస్థకు బడ్జెట్‌లో నిధులు తగ్గించడం వంటివి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం, మధ్యాహ్న భోజనం పథకాన్ని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించడం వంటి అంశాలు మాతాశిశువుల్లో రక్తహీనతకు కారణమవుతున్నాయి. రక్తహీనతను తగ్గించడం అనేది కేవలం ఆరోగ్య సూచిక మెరుగుదల కాదు, అది దేశ మానవ మూలధనాన్ని బలోపేతం చేసే పెట్టుబడి. ఆర్థికంగా శక్తివంతమైన దేశం కావాలంటే ఆరోగ్యంగా, పోషకాహారంతో నిండిన భారత్ కావాలి. గణాంకాలు హెచ్చరికగా మారిన ఈ దశలో ప్రభుత్వం, సమాజం, కుటుంబాలు కలిసికట్టుగా కదలకపోతే అభివృద్ధి అంకెల్లో మాత్రమే కనిపిస్తుంది గానీ ప్రజల జీవితాల్లో ప్రతిఫలించదు. బియ్యం, గోధుమల పంపిణీతో మాత్రమే సమస్య పరిష్కారం కాదు, పప్పులు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషకాలను ప్రభుత్వాలు అందుబాటులో ఉంచాలి. ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, గౌరవప్రద జీవనోపాధి హక్కుగా స్థాపించబడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం. 'అందరికీ ఆరోగ్యం' నినాదాన్ని సాకారం చేయాలంటే ఆరోగ్య వ్యవస్థను మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదిలేసే విధానాలను పాలకులు విడనాడాలి.

## ఆదిలాబాద్‌లో సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష

హట్టిఘాట్ పంప్ హౌస్, చనాకాకోరాట బ్యారేజ్ పరిశీలన

ఏరియల్ సర్వేతో పనుల పురోగతి అంచనా

రైతులకు సమృద్ధిగా సాగునీరు లక్ష్యం



ఆదిలాబాద్, ఫిబ్రవరి 26

మంత్రి జూపల్లి కృష్ణారావు ఇవాళ ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. భీంపూర్, బోరజ్ మండలాల పరిధిలోని హట్టిఘాట్ పంప్ హౌస్, చనాకాకోరాట బ్యారేజ్ ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం హట్టిఘాట్ పంప్ హౌస్ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. పనుల నాణ్యత, వేగంపై ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు జారీ చేశారు. చనాకాకోరాట బ్యారేజ్ ద్వారా జిల్లాలో వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టు పూర్తయితే రైతుల ఆదాయం పెరిగి వ్యవసాయ ఉత్పాదకత మెరుగుపడుతుందని తెలిపారు. సాగునీటి విస్తరణతో పాటు భూగర్భ జలాల స్థాయి కూడా మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

## గ్రూప్1, గ్రూప్2 యువ అధికారులతో ముఖ్యమంత్రి సమావేశం

శిక్షణ పూర్తి చేసిన తొలి బ్యాచ్‌కు అభినందనలు

పెద్దన్నగా వెళ్లానని రేవంత్ రెడ్డి భావోద్వేగం

న్యాయపోరాటంతో భవిష్యత్‌కు వెలుగు నింపామన్న వ్యాఖ్య



హైదరాబాద్, ఫిబ్రవరి 26

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర తొలి గ్రూప్1, గ్రూప్2 అధికారులుగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న యువ అధికారులతో ఈ రోజు మార్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంగణంలో సమావేశమయ్యారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న ఈ యువ బృందంతో భావోద్వేగ అనుబంధంతో పాల్గొన్నానని తెలిపారు. ముఖ్యమంత్రిగా కాదు, పెద్దన్నగా వారిని కలిశానని పేర్కొన్నారు. పేదరికం నేపథ్యం నుంచి, తల్లిదండ్రుల కష్టార్జిత శ్రమ నుంచి స్ఫూర్తి పొందిన ఈ యువ అధికారులు స్వగడ్డకు సేవ చేయబోతున్నారన్న ఆలోచన తనకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని చెప్పారు. వారి ప్రతిభ, ఆత్మగౌరవాన్ని కొంతమంది దుష్టశక్తులు దెబ్బతీయాలని ప్రయత్నించాయని వ్యాఖ్యానించారు. న్యాయ వ్యవస్థలో జరిగిన సవాళ్లను ప్రజా ప్రభుత్వం న్యాయపోరాటం ద్వారా ఎదుర్కొని విజయం సాధించిందని తెలిపారు  యువ అధికారుల భవిష్యత్తును చీకటిలో నెట్టే ప్రయత్నాలను అడ్డుకుని వారి జీవితాల్లో వెలుగులు నింపామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ విజయంతో ప్రభుత్వానికి తృప్తి లభించిందని చెప్పారు. ప్రజా సేవలో నిబద్ధత, అంకితభావం అత్యంత ముఖ్యమని యువ అధికారులకు సూచించారు. "గరం, నరం, బేషరం" అన్న నానుడి తప్పని ఈ యువ బృందం రుజువు చేసిందని వ్యాఖ్యానించారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ అంకితభావంతో ఉంటారో, పదవీ విరమణ రోజున కూడా అదే నిబద్ధతతో పేదలకు సేవ చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. న్యాయపోరాటం ద్వారా ఎదుర్కొని విజయం సాధించిందని తెలిపారు  యువ అధికారుల భవిష్యత్తును చీకటిలో నెట్టే ప్రయత్నాలను అడ్డుకుని వారి జీవితాల్లో వెలుగులు నింపామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ విజయంతో ప్రభుత్వానికి తృప్తి లభించిందని చెప్పారు. ప్రజా సేవలో నిబద్ధత, అంకితభావం అత్యంత ముఖ్యమని యువ అధికారులకు సూచించారు. "గరం, నరం, బేషరం" అన్న నానుడి తప్పని ఈ యువ బృందం రుజువు చేసిందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ యువ అధికారుల పాత్ర కీలకమవుతుందని పేర్కొన్నారు.

# సీమ ఎత్తిపోతలపై దుమారం



**అమరావతి బ్యూరో : (పల్లె వెలుగు దినపత్రిక):**

మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం. మూడు సార్లు వాయిదా రాయలసీమ ఎత్తిపోతల పథకంపై శాసన మండలిలో గురువారం దుమారం చెలరేగింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పనులు, రాయలసీమ ఎత్తిపోతల పనుల స్థితిపై సభ్యులు ఇసాక్ బాషా, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, సిపాయి సుబ్రహ్మణ్యం, గాలేరిగనగరి సుజల స్రవంతి ప్రాజెక్టుకు కేటాయించిన నిధులు, ప్రాజెక్టు స్థితిగతులపై ఎ.వి.రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నలకు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చే క్రమంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదాలు సాగాయి. అరుపులు కేకలతో ప్రశ్నోత్తరాల సమయం వేడెక్కింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబుతో మాట్లాడి తానే నిలుపుదల చేయించానని తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసిపి సభ్యులు పట్టుపట్టారు. అయితే తెలంగాణ మాజీ మంత్రి హరీష్‌రావు తానే జగన్ హయాంలోనే గ్రీన్ ట్రిబునల్‌కు వెళ్లి దీన్ని ఆపామని టిఆర్ఎస్ నేత హరీష్ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్షం విస్మరిస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. వైసిపి ఐదు సంవత్సరాలపాలనలో జగన్ రాయలసీమ నీటి ప్రాజెక్టులు, స్కీంలకు నిధులు ఇవ్వకుండా ద్రోహం చేశారని, జేబులు నింపుకోవడానికి రూ. 900 కోట్లు ఖర్చు చేశారని, ఎక్కడా చుక్క నీరు ఇవ్వలేదని మంత్రి ఆరోపించారు. వైసిపి హయంలో రాయలసీమకు ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. వైసిపి ద్వంద్వ వైఖరి వల్ల రాయలసీమకు అన్యాయం జరిగిందన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు టిడిపి, వైసిపి హయాంలలో ఆయా ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు గురించి వ సుదీర్ఘ వివరణ ఇవ్వడంపై వైసిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.సభ్యులు ప్రశ్నలు అడగడానికి 20 నిమిషాలు సమయం ఇచ్చారని, తనకు సమాధానం చెప్పడానికి అవకాశం ఇవ్వాలని మంత్రి అన్నారు. ఈ దశలోయ వైసిపి సభ్యులు పోడియం చుట్టుముట్టారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వం కనీసం ఖండించడం లేదని, రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తిపైన ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదని,ముఖ్యమంత్రులు ఇద్దరూ లాలూచీ పడితే రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందని శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు బత్సా సత్యనారాయణ అన్నారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అంటూ వైసిపి సభ్యులు నినాదాలు చేశారు. విపక్ష సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెపుతామని, గత ప్రభుత్వం ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా ద్రోహం చేసిందని అధికార పక్ష సభ్యులు వాదనలకు దిగారు. విపక్షం నినాదాలు చేసినప్పుడల్లా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మౌనంగా పోడియం వద్దకు వెళ్లడంపై వైసిపి ఎమ్మెల్సీ కె.ఇజ్రాయేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఏ పార్టీలో ఉన్నారుడ టిడిపినా, జనసేనా అని ప్రశ్నించారు. పోడియం వద్ద ఇరువురి మధ్య వాగ్వివాదం జరుగుతుండగానే టిడిపి సభ్యులు సోము వీర్రాజుకు మద్దతుగా వెళ్లారు. వైసిపి సభ్యులు ఇజ్రాయిల్ వెంట వెళ్లారు. సభలో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. సభ గందరగోళంగా మారడంతో రెండు సార్లు చైర్మన్ సభ వాయిదా వేశారు. ఒకసారి వాయిదా చెప్పకుండానే చైర్మన్ కుర్చీ నుంచి లేచి వెళ్లిపోయారు. మరోసారి రాయలసీమ ఎత్తిపోతలపై టిడిపి,వైసిపి సభ్యుల వాగ్వాదం నడుమ చైర్మన్ సభను వాయిదా వేశారు.

## స్థానిక ఎన్నికలపై ప్రభుత్వానికి ఆదేశాలివ్వండి

### హైకోర్టులో పిటిషన్

**అమరావతి బ్యూరో : (పల్లె వెలుగు దినపత్రిక):**



రాష్ట్రంలోని ప్రస్తుత స్థానిక సంస్థల కాలపరిమితి ముగియగానే ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ అడ్వొకేట్ తాండవ యోగేష్ వేసిన పిల్‌ను గురువారం హైకోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావు డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం 13,325 గ్రామ పంచాయతీల కాల పరిమితి ఏప్రిల్ 2న, 123 మున్సిపాల్టీలకు మార్చి 17న ముగుస్తుందన్నారు. వీటికి వెంటనే ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ, రాష్ట్రంలో బిసి జనగణన జరిగాకే ఎన్నికలు నిర్వహించాలంటూ మరో పిల్ విచారణలో ఉందని గుర్తు చేశారు. ఈ పిల్ హైకోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. బిసి జనగణన నిమిత్తం గతంలో డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు అయ్యిందని, వీటికి వెంటనే ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ, రాష్ట్రంలో బిసి జనగణన జరిగాకే ఎన్నికలు నిర్వహించాలంటూ మరో పిల్ విచారణలో ఉందని గుర్తు చేశారు. దీని నివేదిక రావాల్సివుందన్నారు. కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పడంతో విచారణ మూడు వారాలకు వాయిదా పడింది.

# వర్గానికి కేంద్ర బడ్జెట్ కుటిల వ్యూహం

**(పల్లె వెలుగు దినపత్రిక):**

బూర్జువా వర్గానికి అత్యున్నతమైన దివ్యవాణి ఐ.ఎం.ఎఫ్. అటువంటి సంస్థే ఇండియా బడ్జెట్‌లో ప్రకటించిన జిడిపి అంచనాలు నమ్మదగ్గవి కావని ప్రకటించింది. అటువంటప్పుడు బడ్జెట్‌లో పేర్కొన్న వివిధ అంచనాలు, వృద్ధిరేటు సంఖ్యలు, జిడిపి అంచనాలు వగైరాలన్నింటకీ పెద్దగా విలువ లేదు. నిజానికి, అనేక రకాల పన్నులను ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రకటించింది. వాటి ద్వారా ప్రభుత్వానికి వచ్చే అదనపు ఆదాయం ఎంత ఉండనుంది? అన్నది గాని, లేకపోతే తగ్గిపోయే ఆదాయం ఎంత అన్నది గాని అంచనాల్లో ఇవ్వనేలేదు. అయినప్పటికీ, బడ్జెట్ అంకెల్ని బట్టి దాని వ్యూహం ఏ దిశగా ఉండబోతోంది అన్నది చెప్పవచ్చు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్న స్థితిలో ఈ బడ్జెట్ వెనుక ఉన్న వ్యూహం పూర్తిగా కుటిలత్వంతో కూడుకుని వుంది. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్యలు ఇలా ఉన్నాయి: గత వందేళ్ళ కాలంలో ఎన్నడూ చూడనంత తీవ్ర స్థాయిలో దేశంలో ఆర్థిక అసమానతలు కొట్టవచ్చినట్టు పెరిగిపోయాయి. ప్రణాళికా సంఘం తన తొలి సంవత్సరాల్లో పేదరికం ఉన్నట్టు నిర్ధారించడానికి ఎంపిక చేసిన ప్రమాణాల మేరకు (తలసరి ఆహారంలో ఎన్ని కేలరీల శక్తి కనీసం ఉండాలన్న ప్రమాణం) చూసినప్పుడు పూర్తి పేదరికంలోకి దిగజారిపోతున్నవారి సంఖ్య భారీగా పెరిగిపోతోంది. దేశంలోని విద్యావంతులైన యువజనుల్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగం చాలా తీవ్ర స్థాయికి చేరింది. ఈ సమస్యలన్నింటికీ ఒక ఉమ్మడి పరిష్కారం ఉంది. సామాన్య ప్రజల కొనుగోలుశక్తిని భారీగా పెంచడమే ఆ పరిష్కారం. ద్రవ్య లోటు పెరగకుండా, ఈ విధంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి కావలసిన ధనాన్ని సమీకరించాలంటే సంపన్నుల మీద అదనంగా పన్నులు వేయడమే మార్గం. ఇలా సమీకరించిన ధనం ప్రజలకు అందిస్తే అప్పుడు దేశం మొత్తం మీద డిమాండ్ పెరుగు తుంది. ఎక్కువగా ఉపాధి కల్పనకు దారి తీసే వస్తూత్పత్తికి అది దోహదం చేస్తుంది. పేదరికం నుండి విముక్తి కూడా దొరుకుతుంది. ఆర్థిక అసమానతలు కూడా ఒకమేరకు తగ్గుతాయి. సరిగ్గా దీనికి పూర్తి వ్యతిరేక దిశ తీసుకోవడంలోనే ఈ బడ్జెట్ కుటిలత్వం వెల్లడౌతోంది. జిడిపి లో పన్నుల ద్వారా లభించే ఆదాయం శాతం పెరగాల్సింది పోయి తగ్గుముఖం పట్టింది. 2023-24లో, 2024-25లో ఇది11.5 శాతం ఉండేది. 2025-26 (సవరించిన అంచనాలు)లో 11.4కి తగ్గింది. 2026-27లో 11.2కి మరింత తగ్గింది. దీనికి తోడు ద్రవ్య లోటు 2024-25లో 4.8 శాతం, 2025-26 (సవరించిన అంచనాలు)లో 4.4 శాతం, 2026-27లో 4.3 శాతం ఉంది. అందుచేత మొత్తం ప్రభుత్వ వ్యయం కుదించబడింది. అటు సంపన్నుల మీద పన్నులు పెంచడానికి కాని, ఇటు ద్రవ్యలోటును పెంచడానికి కాని ప్రభుత్వం సిద్ధం కాలేదు. అదే పెట్టుబడి వ్యయాన్ని చూస్తే 2024-25 లో అది జిడిపిలో 4.0 శాతం ఉండేది. 2025-26 (సవరించిన అంచనాలు)లో 3.9 శాతంగా ఉంది. 2026-27కి అది 4.4 శాతానికి పెరిగింది. అయితే ఈ పెట్టుబడి వ్యయం పెరుగుదల కూడా ఒక భ్రమే. కేంద్ర ప్రభుత్వం స్వయంగా చేపట్టే పెట్టుబడి వ్యయం 2023-24లో, 2024-25లో 3.2 శాతం, 2025-26 (సవరించిన అంచనాలు)లో 3.1 శాతం ఉంటే ఇప్పుడు 2026-27 లో కూడా 3.1 శాతమే ఉండనుంది. మరి పెరగనున్నది ఏమిటి? పెట్టుబడి ఆస్తులు (కాపిటల్ ఎసెట్స్) పెంచుకోడానికి సహాయంగా ఇచ్చే గ్రాంట్-ఇన్-ఎయిడ్ 0.8 శాతం నుండి 2026-27లో 1.3 శాతానికి పెరగనుంది. అయితే ఇందులో ఉపాధి హామీ పథకం కింద ఇచ్చేది కూడా కలిసి వుంది. ఇప్పుడు ఆ పథకం కింద చేసే ఖర్చులో రాష్ట్రాల వాటా పెరిగింది. గతంలో కేంద్రం వాటా 90, రాష్ట్రాల వాటా 10 శాతం గా ఉండేది. ఇప్పుడు అది 60:40గా మారింది. ఇందులో రాష్ట్రాలు గనుక తమ వంతు ఖర్చుకు కావలసిన నిధులను సమీకరించుకోలేకపోతే అప్పుడు కేంద్రం తన వంతు ఖర్చు చేయనక్కరలేదు. ఇప్పటికే నిధుల లేమితో తిప్పలు పడుతున్న రాష్ట్రాలు ఏ మేరకు పెరిగిన ఈ అదనపు భారాన్ని మోయగలవన్నది ప్రశ్నార్థకమే. పైగా అనుకున్న విధంగా ఈ ఉపాధిహామీ పథకం కింద నిధులు ఖర్చు కాకపోడానికి బాధ్యతను రాష్ట్రాల పైకి కేంద్రం నెట్టివేసి తప్పించుకోవచ్చు. పోనీ ఈ విధంగా 90:10 నిష్పత్తిని 60:40గా మార్చేటప్పుడు రాష్ట్రాలను ఆ నిర్ణయంలో భాగస్వాముల్ని చేసిందా అంటే కేంద్రం ఆపని చేయనేలేదు. కాని వైఫల్యానికి మాత్రం ఆ రాష్ట్రాల్నే బాధ్యులుగా చేయబోతోంది. "సహకార సమాఖ్య తత్వం" అంటే అర్థం ఇదేనేమో మరి! కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల వనరుల విషయంలో, వాటి బాధ్యతల విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసేసుకుంటూ, కొన్ని రాష్ట్రాలపట్ల పక్షపాతాన్ని ప్రదర్శిస్తూ ఇబ్బందులకు గురి చేస్తోంది. కేంద్రం పక్షపాతాన్ని చూపించేది బిజెపి-పాలిత రాష్ట్రాలకు అనుకూలంగానని వేరే చెప్పనక్కరలేదు. బిజెపి-యేతర పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాల పని తీరు సక్రమంగా లేదంటూ వాటికి నిధుల కోత పెడుతోంది. వై.వి.రెడ్డి అధ్యక్షతన నడిచిన 14వ ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాల వాటాను 2020 నాటికల్లా 32 నుండి 42 శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది. కాని కేంద్ర ప్రభుత్వం పన్నులు పెంచడానికి సిద్ధపడలేదు. ఒకవేళ పెంచితే అందులో రాష్ట్రాలకు వాటా పంచవలసి వుంటుంది. దానికి బదులు సెస్ లు, సర్‌చార్జిలు విధించడానికి పూనుకుంది. వాటిని రాష్ట్రాలతో పంచుకోవాలన్న నియమం లేదు. అందుకే రాష్ట్రాలకు ఎగనామం పెట్టడానికి ఈ ఎత్తుగడ పన్నింది. మొత్తం కలిపి చూస్తే ఇప్పుడు పన్నులు, సెస్‌లు, సర్‌చార్జిలు వసూలైన దానిలో రాష్ట్రాల వాటా 34 శాతానికి మించి లేదు. ఆ విధంగా ఆర్థిక వనరుల కేంద్రీకరణ పెరిగింది. ఇలా మోసపూరితంగా వ్యవహరించినా, కేంద్రం చేసే వ్యయం పెరుగుతోందా అంటే అదీ లేదు. అది స్థిరంగానే ఉంది తప్ప పెరగడం లేదు. ఈ సారి గ్రాంట్-ఇన్ ఎయిడ్‌గా రాష్ట్రాలకు ఇచ్చేది ఉపాధి హామీ పథకంలోని మార్పుల కారణంగా బడ్జెట్‌లో చూపించిన మేరకు పెరగకపోవచ్చు. అదే జరిగితే ఈ ఏడాదీ ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల ఉండబోదు. ఆ విధంగా ఈ బడ్జెట్ మన దేశ ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న మూడు ప్రధాన సమస్యలకూ పరిష్కారం చూపగల శక్తిని ప్రదర్శించలేదు. మొత్తంగా చూస్తే కేంద్ర ప్రభుత్వ వ్యయం ఉపాధి కల్పనకు దోహదం చేసేదిగా లేదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయడానికి ఖర్చు చేసే బదులు, భవనాలు నిర్మించడానికి ఖర్చు చేస్తే ఉపాధి పెరుగుదలకు అది ఎలా తోడ్పడుతుంది? ప్రభుత్వ వైద్య వ్యవస్థలో ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఖర్చు చేస్తే అటువంటి ప్రత్యక్ష ఉపాధి కల్పన వలన ఆర్థిక వ్యవస్థలో బహుళ దొంతరల్లో వృద్ధి నమోదయ్యే వీలుంటుంది. కాని బడ్జెట్‌లో ప్రతిపాదనలు నిరుద్యోగాన్ని అరికట్టే దిశగా లేవు. పైగా పెంచే దిశగా ఉన్నాయి. ప్రైవేటు రంగానికి పన్ను రాయితీలు పెంచారు. ఇక పెట్టుబడులను ఆకర్షించే పేరుతో బహుళజాతి కంపెనీలకు సైతం రాయితీలు కల్పించారు. మరోపక్క ప్రత్యక్ష ఉద్యోగాల కల్పన కోసం కాకుండా మౌలిక వసతుల కల్పనకు కేటాయింపులు పెంచారు. ప్రత్యక్షంగా ఉద్యోగాల కల్పనకు కేటాయించి వుంటే, ప్రజలకు నేరుగా బదలాయించి వుంటే దాని ప్రభావం వేరేగా ఉంటుంది. ప్రైవేటు రంగానికి ఎన్ని రాయితీలు ఇచ్చినా అక్కడి నుంచి పెట్టుబడులు పెరగవని, మార్కెట్‌లో డిమాండ్ పెరిగినప్పుడే ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతాయని ఈ ప్రభుత్వానికి తెలిసినట్టు లేదు. గత బడ్జెట్లలో కూడా ఇదే విధంగా పన్ను రాయితీలు ప్రైవేట్ రంగానికి కల్పించారు. 2019లో అయితే భారీగా రాయితీలు ఇచ్చారు. కాని పెట్టు బడులు మాత్రం మందకొడిగానే ఉంటూ వచ్చాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే మందగించింది. దానితోబాటు పెట్టుబడులు కూడా మందగించాయి. ఇటువంటి సమయంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మన దేశంలోకి ప్రవహించేస్తాయని, అందుకే బహుళజాతి సంస్థలకు పన్నులు తగ్గించేస్తాం అని చెప్పడం బొత్తిగా అర్థం లేనిది. పైగా ఒకపక్క తన దేశం నుండి పెట్టుబడులు బైటకు పోకుండా నిరోధించడానికి ట్రంప్ సుంకాలను తెగ పెంచేస్తున్న సమయంలో ఈ వాదన ఏమాత్రమూ చెల్లేది కాదు. ఇక ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారబోతోంది. ఇప్పుడు తలా 5 కిలోల చొప్పున పేదలకు ఉచితంగా ప్రతి నెలా ఇస్తున్న ఆహార ధాన్యాన్ని 2027లో నిలిపివేయనున్నట్టు ప్రకటించారు. గ్రామీణ ప్రాంత పేదలకు ప్రస్తుతం ఈ ఉచిత పథకం ప్రాణాధారంగా ఉంది. దానిని గనుక నిలిపేస్తే అది వారిని మరింత లోతుగా కష్టాల్లోకి నెడుతుంది. రెండవది అమెరికాతో సహా వివిధ దేశాలతో చేసిన వాణిజ్య ఒప్పందాల విషయం. ముఖ్యంగా అమెరికాతో చేసిన ఒప్పందం ప్రకారం (వస్తున్న వార్తలను బట్టి) భారతీయ సరుకులమీద అమెరికా 18 శాతం సుంకం వేస్తుంది. కాని అమెరికా నుండి వచ్చే వస్తువుల మీద మన దేశం ఏ పన్నూ విధించదు. ఇటువంటి అసమాన వాణిజ్య ఒప్పందం మన భారతీయ రైతులకు ఎనలేని



కష్టాలను కలిగించనుంది. ఇది ముఖ్యంగా పాడి రంగం మీద ప్రభావం చూపనుంది. కాని ఫాసిస్టు లక్షణం ఉన్న ఏ ప్రభుత్వమైనా ప్రజల సమస్యల పట్ల ఏమీ పట్టనట్టే వ్యవహరిస్తుంది తప్ప వాటి పరిష్కారం గురించి ఏమాత్రమూ ఆలోచించదు. 1930ల నాటి ఫాసిజానికి, నేటి ఫాసిజానికి తేడా ఏమిటో ఈ బడ్జెట్ తెలియజేస్తుంది. 1930లలో ఫాసిస్టు దేశాలలో బడ్జెట్లలో లోటు భారీగా పెంచి సైనిక వ్యయాన్ని బాగా పెంచారు. అందుకే రాష్ట్రాలకు ఎగనామం పెట్టడానికి ఈ ఎత్తుగడ పన్నింది. మొత్తం కలిపి చూస్తే ఇప్పుడు పన్నులు, సెస్‌లు, సర్‌చార్జిలు వసూలైన దానిలో రాష్ట్రాల వాటా 34 శాతానికి మించి లేదు. ఆ విధంగా ఆర్థిక వనరుల కేంద్రీకరణ పెరిగింది. ఇలా మోసపూరితంగా వ్యవహరించినా, కేంద్రం చేసే వ్యయం పెరుగుతోందా అంటే అదీ లేదు. అది స్థిరంగానే ఉంది తప్ప పెరగడం లేదు. ఈ సారి గ్రాంట్-ఇన్ ఎయిడ్‌గా రాష్ట్రాలకు ఇచ్చేది ఉపాధి హామీ పథకంలోని మార్పుల కారణంగా బడ్జెట్‌లో చూపించిన మేరకు పెరగకపోవచ్చు. అదే జరిగితే ఈ ఏడాదీ ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల ఉండబోదు. ఆ విధంగా ఈ బడ్జెట్ మన దేశ ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న మూడు ప్రధాన సమస్యలకూ పరిష్కారం చూపగల శక్తిని ప్రదర్శించలేదు. మొత్తంగా చూస్తే కేంద్ర ప్రభుత్వ వ్యయం ఉపాధి కల్పనకు దోహదం చేసేదిగా లేదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయడానికి ఖర్చు చేసే బదులు, భవనాలు నిర్మించడానికి ఖర్చు చేస్తే ఉపాధి పెరుగుదలకు అది ఎలా తోడ్పడుతుంది? ప్రభుత్వ వైద్య వ్యవస్థలో ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఖర్చు చేస్తే అటువంటి ప్రత్యక్ష ఉపాధి కల్పన వలన ఆర్థిక వ్యవస్థలో బహుళ దొంతరల్లో వృద్ధి నమోదయ్యే వీలుంటుంది. కాని బడ్జెట్‌లో ప్రతిపాదనలు నిరుద్యోగాన్ని అరికట్టే దిశగా లేవు. పైగా పెంచే దిశగా ఉన్నాయి. ప్రైవేటు రంగానికి పన్ను రాయితీలు పెంచారు. ఇక పెట్టుబడులను ఆకర్షించే పేరుతో బహుళజాతి కంపెనీలకు సైతం రాయితీలు కల్పించారు. మరోపక్క ప్రత్యక్ష ఉద్యోగాల కల్పన కోసం కాకుండా మౌలిక వసతుల కల్పనకు కేటాయింపులు పెంచారు. ప్రత్యక్షంగా ఉద్యోగాల కల్పనకు కేటాయించి వుంటే, ప్రజలకు నేరుగా బదలాయించి వుంటే దాని ప్రభావం వేరేగా ఉంటుంది. ప్రైవేటు రంగానికి ఎన్ని రాయితీలు ఇచ్చినా అక్కడి నుంచి పెట్టుబడులు పెరగవని, మార్కెట్‌లో డిమాండ్ పెరిగినప్పుడే ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతాయని ఈ ప్రభుత్వానికి తెలిసినట్టు లేదు. గత బడ్జెట్లలో కూడా ఇదే విధంగా పన్ను రాయితీలు ప్రైవేట్ రంగానికి కల్పించారు. 2019లో అయితే భారీగా రాయితీలు ఇచ్చారు. కాని పెట్టు బడులు మాత్రం మందకొడిగానే ఉంటూ వచ్చాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే మందగించింది. దానితోబాటు పెట్టుబడులు కూడా మందగించాయి. దాని వలన ఆ దేశాలలో స్థూల డిమాండ్ బాగా పెరిగింది. దానివలన ఆ దేశాలు మహా మాంద్యం నుండి బైట పడ్డాయి. ఆ సైనిక వ్యయంలో భాగంగా కేవలం యుద్ధ పరికరాలకు, వాహనాలకు, ఆయుధాలకు మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున సైనికులను కూడా నియమించారు. అది నేరుగా ఉపాధి అవకాశాలను పెంచింది. కాని ప్రస్తుతం ఉన్న ఫాసిస్టు ప్రభుత్వాలు, మన బిజెపి ప్రభుత్వం వంటివి,ఇటువంటి సమయంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మన దేశంలోకి ప్రవహించేస్తాయని, అందుకే బహుళజాతి సంస్థలకు పన్నులు తగ్గించేస్తాం అని చెప్పడం బొత్తిగా అర్థం లేనిది. పైగా ఒకపక్క తన దేశం నుండి పెట్టుబడులు బైటకు పోకుండా నిరోధించడానికి ట్రంప్ సుంకాలను తెగ పెంచేస్తున్న సమయంలో ఈ వాదన ఏమాత్రమూ చెల్లేది కాదు. ద్రవ్యలోటునూ పెంచడం లేదు, ప్రత్యక్ష ఉపాధి అవకాశాలనూ పెంచడం లేదు. ప్రజలకు నేరుగా ఆర్థిక తోడ్పాటునూ అందించడం లేదు. వాళ్ళు రాబోయే కాలంలో పెంచేది ఏమైనా ఉందీ అంటే అది ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రచారాన్ని మాత్రమే.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com